అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రిభువనగిరి
1
శుక్రవారం 28 ఏప్రిల్ 2023



మంత్రి కేటీఆర్‌ని కలిసిన మహేందర్ రెడ్డి



నవతెలంగాణ- ఆలేరుటౌన్

బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా, హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర ఐటీ ,పురపాలక మంత్రి కేటీఆర్ ని హైదరాబాదు లో గురువారం ఉమ్మడి నల్లగొండ జిల్లా డీసీసీబీ చైర్మెన్, టెస్కాబ్ వైస్ చైర్మెన్ గొంగిడి మహేందర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆలేరు నియోజకవర్గంలో జరిగిన టిఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం విజయవంతం పై చర్చించారు.

వాటర్ క్యాన్ల పంపిణీ

నవతెలంగాణ- రాజాపేట



మండలంలోని రఘునాథపురం గ్రామంలో, బూరుగుపల్లి ,కుర్రారం, జాలా గ్రామాల్లో గురువారం టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ,బీర్ల ఫౌండేషన్ చెర్మెన్ బీర్ల ఐలయ్య ఇంటి ఇంటికి తిరిగి వాటర్ క్యాన్ల పంపిణీ చేశారు. ఆయన సందర్భంగా మాట్లాడుతూ బీర్ల ఫౌండేషన్ ద్వారా నియోజకవర్గంలో ప్రతి గ్రామానికి ఫిల్టర్లు, క్యాన్లు పంపిణీ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మహేందర్ గౌడ్ , యంపీటీసీ బుడిగే రేణుక పెంటయ్య గౌడ్ , జూకంటి చెన్నయ్య, కటకం గణేష్, బల్ల యదేష్ , గోలి కిరణ్ , చిన్న పోచయ్య పాల్గొన్నారు.

లీజు భారాన్ని రైతులపై మోపితే సహించేది లేదు

- పాత గోనె సంచులతో నష్టం వాటిల్లే ప్రమాదం
- రైతులను ఇబ్బంది పెట్టకుండా ధాన్యాన్ని కొనుగోలు చేయాలి
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి



నవతెలంగాణ-మునుగోడు

ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు తీసుకున్న భూమి లీజు ఖర్చులను రైతుల వద్ద బస్తకు రూపాయి చొప్పున వసూలు చేయడం సరైనది కాదని, దీనిని సహించేలేదని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి అన్నారు. గురువారం మునుగోడు గ్రామపంచాయతీ పరిధిలోని రామకృష్ణాపురంలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. రైతులు, కొనుగోలు నిర్వాహకులను సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు అవసరమైన భూమిని లీజుకు తీసుకున్న డబ్బులను కొనుగోలు చేసే నిర్వాహకులే చెల్లించాలని డిమాండ్ చేశారు. రైతులు ధాన్యం విక్రయించుకునేందుకు కొనుగోలు కేంద్రాలకు తెచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయకుండా వారాల తరబడి రైతులను రాశుల వద్ద పడిగాపులు కాపించే విధంగా తాలు , తేమ శాతం పేరుతో రైతులను ఇబ్బంది గురుచేయకుండా తెచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని చెప్పారు. ధాన్యం కొనుగోలు సమయంలో వేసే తూకాలంలో ప్రభుత్వం నిబంధనలను పాటించకుండా అదనపు తూకాలను వేస్తున్నారని మండిపడ్డారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చే గోన సంచులతో రైతులకు నష్టం ఏర్పడే ప్రమాదం ఉందని, పాతవి కాకుండా కొత్త గోన సంచులను తీసుకురావాలని నిర్వాహకులకు సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రానికి రైతులు తెచ్చిన ధాన్యం అకాల వర్షాల కారణంగా తడిసిన మొలకెత్తిన కలర్ మారిన ప్రభుత్వమే బాధ్యత వహించి ప్రతి ధాన్యపు గింజను కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. రైతులు కొనుగోలు కేంద్రాల వద్ద సీపీఐ(ఎం) బృందానికి తెలిపిన సమస్యలను పరిష్కరించేందుకు ఫోన్ ద్వారా స్థానిక తహసీల్దార్ కృష్ణారెడ్డికి వివరాలను వెల్లడించారు. తాసిల్దార్ సానుకూలంగా స్పందించి సమస్య పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బండ శ్రీశైలం, మునుగోడు సర్పంచ్, సీపీఐ(ఎం) మండల నాయకులు మిర్యాల వెంకన్న, మండల కార్యదర్శి మిర్యాల భరత్, సహాయ కార్యదర్శి వరికుప్పల ముత్యాలు, యాసరాని శ్రీను, వేముల లింగస్వామి, చివర్ల వీరమల్లు, సాగర్ల మల్లేష్, కొంక రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి

- తడిసిన ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు చేయాలి
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్



నవతెలంగాణ-చౌటుప్పల్

అకాల వర్షంతో పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని, జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను వేగవంతం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్ అన్నారు. గురువారం చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని కందాల రంగారెడ్డి స్మారక భవనంలో సీపీఐ(ఎం) మండల జనరల్‌బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ నెల 29,30 తేదీల్లో వడ్ల కొనుగోలు కేంద్రాలను సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో సందర్శించనున్నట్లు తెలిపారు. తడిసిన ధాన్యాన్ని షరతులు లేకుండా ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేయాలని, నష్టపోయిన వరిపంటకు, తోటలకు నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. గ్రేడ్ 1, గ్రేడ్ 2 పేరుతో రైతులను మోసం చేస్తున్నారని ఆరోపించారు. ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే బిల్లులు అందించాలని తెలిపారు. అధికార యంత్రాంగం కదిలి రైతులు ఇబ్బందులు పడకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలన్నారు. తడిసిన ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు చేయాలన్నారు. ఈ సమావేశంలో ఆ పార్టీ మండలకార్యదర్శి గంగదేవి సైదులు, జిల్లాకమిటీ సభ్యులు బూర్గు కృష్ణారెడ్డి, నాయకులు రాగీరు కిష్టయ్య, తడక మోహన్, చీరిక సంజీవరెడ్డి, పల్లె మధుకృష్ణ, అంతటి అశోక్, ఎంపీటీసీ చెన్నబోయిన వెంకటేశం, చింతల సుదర్శన్, బోదాసు వెంకటేశం, కొండె శ్రీశైలం, చీరిక అలివేలు, బాలరాజు, ఇట్టగోని శేఖర్ పాల్గొన్నారు.

త్వరలోనే సమస్యలను పరిష్కరిస్తాం

- మున్సిపల్ కమిషనర్ కేవీ.రమణ చారి



నవతెలంగాణ-నల్లగొండ

నల్లగొండ పట్టణం వార్డ్ నెంబర్ 14 చర్ల పల్లిలో నెలకొని ఉన్న సమస్యలను త్వరలోనే పరిష్కారం చేస్తామని మున్సిపల్ కమిషనర్ డాక్టర్ కేవీ.రమణచారి తెలిపారు. వార్డ్ వాచ్ కార్యక్రమంలో భాగంగా గురువారం మున్సిపల్ కమిషనర్ మున్సిపల్ సిబ్బందితో కలిసి నల్లగొండ పట్టణంలోని 14వ వార్డు చర్ల పెల్లిలో పర్యటించారు. ఈ సందర్భంగా ప్రజలు తన దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను త్వరలోనే పరిష్కారం చేస్తామని తెలిపారు. చర్లపల్లిలో రెండు రోడ్ల నిర్మాణానికి సంబంధించి గత రెండు సంవత్సరాల క్రితం అప్రూవల్ వచ్చిన టెండర్లు వేయటానికి ఎవరు రావడం లేదని కమిషనర్ దృష్టికి తీసుకురాగా త్వరలోనే టెండర్లను వేసి రోడ్డు నిర్మాణ పనులను పూర్తి చేస్తామని పేర్కొన్నారు. అనంతరం 35 వ వార్డు రాఘవేంద్ర కాలనీలో పర్యటించారు. ఈ కార్యక్రమంలో వార్డ్ కౌన్సిలర్లు బొజ్జ శంకరయ్య, గుర్రం ధనలక్ష్మి, డీఈ అశోక్, ఏఈ దిలీప్, ఎస్ఐ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మేడే కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

- సీపీఐ(ఎం) జిల్లాకార్యదర్శివర్గ సభ్యులు పారేపల్లి శేఖర్ రావు



నవతెలంగాణ -నేరేడుచర్ల

మేడే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పారేపల్లి శేఖర్ రావు పిలుపునిచ్చారు. గురువారం పట్టణ కేంద్రంలో భవన నిర్మాణ కార్మికులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ,భవన నిర్మాణ కార్మికులందరూ మేడే రోజు నిర్వహించే భారీ ర్యాలీ కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొనాలని సూచించారు.వెల్ఫేర్ బోర్డు లోని నిధులను కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులకు ఖర్చు చేయకుండా పక్కదారి మళ్లిస్తున్నారని, లేబర్ కోడ్ లను కేంద్ర ప్రభుత్వం సవరణలు చేస్తున్నారని, కార్మికులపై కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక తీరును ఎండగట్టే ప్రయత్నం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ నీలా. రామ్మూర్తి, సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి కొదమగుండ్ల నగేష్,కుంకు తిరుపతయ్య,భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు యారవ శ్రీనివాస్,సత్తార్, రవీందర్, బిక్షం, నాగరాజు,నాగుల్ మీరా, శ్రీను,ఖాజావలి, బుడేసాహెబ్, సైదులు, నాగమ్మ, రామకృష్ణ, దుర్గారావు, తదితర భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ -చివ్వేంల



ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ ధరావత్ కుమారి బాబు నాయక్, తహసీల్దార్ రంగారావు అన్నారు. గురువారం అక్కలదేవిగూడెం గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు. రైతులు అధైర్య పడకుండా ఉండాలని ప్రభుత్వం ప్రతి గింజను కొనుగోలు చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఎంపీడీఓ లక్ష్మి, ఏపీఎం రాంబాబు, ఎం ఎస్ అధ్యక్షురాలు జయలక్ష్మి, వార్డు మెంబర్లు ఎలమంద, నాగరాజు, విజయ్, యలయ్య, పుట్టవెంకటేశ్వర్లు , లోడే వెంకన్న, కోటేష్ , గురువయ్య, సైదులు, నాగయ్యవీబీకే ఝాన్సీ, సైదమ్మ, జయమ్మ, సునీత తదితరులు పాల్గొన్నారు.

డీటీసీపీతో గాలం..!

నల్లగొండ జిల్లాలో రియల్ వ్యాపారం కొత్త పుంతలు తొక్కుతోంది. అక్రమ వెంచర్లు ఏర్పాటు చేసి అన్నీ అనుమతులున్నాయంటూ అమాయకులకు ప్లాట్లు అంటగంటే ప్రయత్నాలు జరుగుతున్నాయి. రియల్ వ్యాపారులు సమీప ప్రాంతాల వ్యవసాయ భూములను ప్లాట్లుగా మార్చుతున్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా ఏకంగా బోర్డులు పెట్టి విక్రయిస్తున్నారు. పట్టణ పరిధిలోని డెవలపర్స్ పేరుతో ఏర్పాటు చేసిన వెంచర్‌కు డీటీసీపీ అనుమతులు లేకుండా ఏకంగా కరపత్రాలు, ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి డీటీసీపీ అనుమతులు ఉన్నాయంటూ కొనుగోలుదారులను బురిడీ కొట్టిస్తున్నారు. వెంచర్లలో రోడ్లు, మురికి కాలువలు, కరెంటు స్తంభాలు పాతి అన్నీ అనుమతులు ఉన్నాయి.. ఇక ఇల్లు కట్టుకోవడమే అంటూ ప్రచారం చేపడుతున్నారు. మరీ బాహాటంగానే అబద్దపు ప్రచారం చేస్తుంటే సంబంధిత అధికారుల కంటపడకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. ఇప్పటికైనా బోగస్ వెంచర్లతో కొనుగోలు జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉంది.



- అనుమతి లేకుండానే సేల్స్
- రియల్ వ్యాపారం కొత్త పుంతలు

నవతెలంగాణ- నల్లగొండ

జిల్లా వ్యాప్తంగా రియల్ ఎస్టేట్ వ్యాపారం పుంజుకున్న నేపథ్యంలో అక్రమ వెంచర్లు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి. ఇదే అదనుగా కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు డీటీసీపీ వెంచర్లు ఏర్పాటు చేస్తున్నామంటూ సామాన్య జనాలను బురిడీ కొట్టిస్తున్నారు. తమ వెంచర్ లోని ప్లాట్లను కట్టబెడుతూ ఒక కొత్త రకం భూదందాకు తెర తీస్తున్నారు. మున్సిపాలిటీ లో రియల్ ఎస్టేట్ వ్యాపారులు కొందరు ఇదే అదునుగా భావించి వ్యవసాయ భూములను ప్లాట్లుగా చేసి హద్దురాలు పాతి వెంచర్లను ఏర్పాటు చేస్తున్నారు. జిల్లా కేంద్రానికి సమీపంలోని కొత్తపల్లి, కంచనపల్లి, చర్లపల్లి, దుప్పలపల్లి రోడ్లు, మిర్యాలగూడ రోడ్డు పరిసరాల్లో డెవలపర్స్ పేరుతో ఏర్పాటుచేసిన వెంచర్ నిర్వాహకులు డీటీసీపీ అప్రూవల్ ఉందంటూ సామాన్య ప్రజలకు ప్లాట్లు కట్టబెట్టేందుకు కొత్త రకం పంథా మొదలుపెట్టారు. తాము ఏర్పాటు చేసిన వెంచర్ కు డీటీసీపీ అనుమతులు ఉన్నాయంటూ కొనుగోలుదారులను నమ్మబలికి ప్లాట్లు కట్టబెడుతున్నారు.

డీటీసీపీ నిబంధనలు ఇలా..!

డైరెక్టరేట్ ఆఫ్ టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ (డీటీసీపీ) నిబంధనల ప్రకారం వెంచర్ ఏర్పాటు చేసే ప్రదేశంలో రహదారులు, నీటి వసతి, మురుగు కాలువలు, వీధి దీపాలు నిర్మించి, సంబంధిత గ్రామపంచాయతీకి కొంత స్థలం కేటాయించాలి. పనులన్నీ పూర్తయిన తర్వాత డీటీసీపీ బృందం పరిశీలించి తదుపరి సంబంధిత లేఔట్ యజమానికి డీటీసీపీ పర్మిషన్ జారీ చేయాల్సి ఉంటుంది. సదరు యజమాని డీటీసీపీ పర్మిషన్ తీసుకున్న తర్వాత నుంచి లేఔట్లలో అమ్మకాలు చేపట్టాల్సి ఉంటుంది. కానీ, వెంచర్ ఏర్పాటుచేసిన ప్రాంతంలో ఎలాంటి మౌలిక సదుపాయాలు కల్పించకుండా తమకు డీటీసీపీ అనుమతి లభించిందని ప్రచారం చేసుకుంటున్నారు కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు.

కొత్తరకం దందా..

జిల్లాలో అక్రమ వెంచర్ల నిర్వాహకులు కొత్త దందాకు తెరలేపుతున్నారు. డీటీసీపీ పర్మిషన్ వచ్చాయంటూ మట్టితో రోడ్లు, చిన్నచిన్న డ్రైనేజీ పనులు చేసినట్టు హడావిడి చేసి అన్ని సౌకర్యాలు ఉన్నాయంటూ నమ్మబలుకుతున్నారు. బ్రోచర్లలో డీటీసీపీ పర్మిషన్ ఉన్న వెంచర్ లో ప్లాట్లు తీసుకోవడంతో భవిష్యత్తులో ఎలాంటి నిర్మాణాల కైనా ఇబ్బందులు పడాల్సిన అవసరం లేదంటూ చెబుతూ ప్లాట్లను కట్టబెడుతున్నారు. డెవలపర్స్ వారు ఏర్పాటు చేసిన లేఅవుట్ డీటీసీపీ పర్మిషన్ తీసుకోకుండా నామమాత్రపు పనులను చూపిస్తూ ప్లాట్లు కొనే యజమానులకు కుచ్చుటోపీ పెడున్నారు.

సొంతింటి నిర్మాణం కోసం స్థలాన్ని కొనుక్కోవడానికి ఆసక్తి చూపే మధ్యతరగతి వినియోగదారుడిని నిలువునా మోసం చేస్తున్నారు. డీటీసీపీ అనుమతుల కోసం దరఖాస్తు చేసుకొని మౌలిక సదుపాయాలు పూర్తి కాకుండానే అనుమతి లభించినట్లు వెంచర్ ముందు ఫ్లెక్సీలు, కరపత్రాల్లో గొప్పలు ప్రస్తావిస్తూ, వెంచర్ కు కొత్త హంగులు ఏర్పాటు చేసి వినియోగదారులను ఆకర్షించి ప్లాట్లు కట్టబెడుతున్నారు. ఇంతలా కొందరు అక్రమార్కులు చెలరేగిపోతున్నా అటువైపు అధికారులు దృష్టి సారించకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది.

అక్రమ వెంచర్లలో ప్లాట్లు కొని మోసపోవద్దు..

ఆర్డీవో జయ చంద్రారెడ్డి



డీటీసీపీ అప్రూవల్ తీసుకోకుండా ప్లాట్లు అమ్ముతున్నట్టు నా దృష్టికి వచ్చింది. పర్మిషన్ లేని లేఔట్లలో ప్లాట్లు కొనుగోలు చేసి మోసపోవద్దు. డీటీసీపీ అనుమతులు ఉన్నాయా, లేవా అని పరిశీలించి మాత్రమే స్థలాలను కొనుగోలు చేయాలి. డీటీసీపీ అనుమతి ఉన్న వెంచర్లలో మాత్రమే ఇండ్ల నిర్మాణాల కోసం అనుమతులు మంజూరు చేయబడతాయని ప్రజలు గమనించాలి. పరిమిషన్ లేకుండా లేఅవుట్లు చేసి అమ్ముతున్న వెంచర్లపై చర్యలు తీసుకుంటాం.

దాతృత్వంలో సాటిలేని రాజేంద్రప్రసాద్

- సీసీ కెమెరాలు ఏర్పాటుకు లక్ష రూపాయలు విరాళం

నవతెలంగాణ-మిర్యాలగూడ



దామచర్ల మండలం కల్లేపల్లి గ్రామంలో సీసీ కెమెరా ఏర్పాటు కోసం ఆగ్రో ఫర్టిలైజర్స్ డీలర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి వింజం రాజేంద్ర ప్రసాద్ బుధవారం లక్ష రూపాయలు ఆర్థిక సాయం విరాళంగా అందించారు. ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు ఆధ్వర్యంలో క్యాంపు కార్యాలయంలో ఆర్థిక సహాయం చెక్కును మండల నాయకులు జెడ్పిటిసి లలిత హాతిరాం నాయక్ అందజేశారు. గత రెండు నెలల క్రితం మిర్యాలగూడ పట్టణంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేందుక లక్ష రూపాయల విరాళాలని జిల్లా ఎస్పీ అపూర్వ రావుకు అందించారు. ఏరియా ఆసుపత్రిలో రోగులకు సహాయ కులకు మూడు రోజులపాటు ఉదయం పూట అల్పాహారం అందించి దాతృత్వాన్ని చాటుకున్నారు. అగ్రో ఫెర్టిలైజర్స్ డీలర్స్ సమస్యల పరిష్కారం కోసం నిరంతరం శ్రమిస్తున్నారు. ప్రముఖ పారిశ్రామికవేత్తగా జయలక్ష్మి రైస్ ఇండస్ట్రీ అధినేతగా అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నారు. ఈ సందర్భంగా వింజం రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ఒక్క సీసీ కెమెరా వందమంది పోలీసులతో సమానం అన్నారు. గ్రామంలో శాంతి భద్రతలు కాపాడేందుకు ఈ సీసీ కెమెరాలు దోహదపడతాయన్నారు. గ్రామంలో ప్రధాన కూడల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని సూచించారు. లక్ష రూపాయలు విరాళాలు అందించినందుకు వింజం రాజేంద్రప్రసాద్ కు ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు అభినందించారు.

రైతుల కోసం కంట్రోల్ రూమ్ ఏర్పాటు

- కలెక్టర్ ఎస్.వెంకట్రావు

నవతెలంగాణ -సూర్యాపేట కలెక్టరేట్



రైతుల సౌకర్యార్థం జిల్లా స్థాయిలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్టు కలెక్టర్ ఎస్. వెంకట్రావు తెలిపారు. గురువారం కలెక్టరేట్‌లో సమావేశ మందిరం పక్కన కంట్రోల్ రూమ్ ను ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తీసుకువచ్చే రైతులకు కేంద్రాలలో ఎలాంటి సమస్యలు, సందేహాలు, ఇబ్బందులు ఎదురైనా సలహాల కొరకు కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ నెంబర్ 6281492368 కాల్ చేసి సంప్రదించవచ్చని తెలిపారు. కంట్రోల్ రూమ్ నందు అధికారులు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటారన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎస్ మోహన్ రావు, డియం సివిల్ సప్లై రాంపతి సిబ్బంది పాల్గొన్నారు.

పబ్లిక్ రీడింగ్ రూమ్ ప్రారంభోత్సవం

నవతెలంగాణ - భువనగిరి



భువనగిరి మున్సిపల్ పరిధిలోని సింగన్నగూడెం 9వ వార్డులో ఏర్పాటు చేసిన పబ్లిక్‌రీడింగ్ రూమ్‌ను గురువారం కలెక్టర్ సత్పతి పమేలా సత్పతి, అదనపు కలెక్టర్ దీపక్‌తివారి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ రీడింగ్ రూమ్‌ను ఇక్కడ ఉన్న అన్ని వయసుల వారికి ఉపయోగపడే విధంగా తీర్చిదిద్దినట్లు తెలిపారు.అదనపు కలెక్టర్ దీపక్ తివారి మాట్లాడుతూ జిల్లాలో నిరుపయోగంగా ఉన్నటువంటి భవనాలలో రీడింగ్ రూములను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వార్డ్ కౌన్సిలర్ సుమా వెంకటేష్, మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి , జిల్లా విద్యాశాఖ అధికారి ప్రశాంత్ రెడ్డి, లైబ్రరీ సెక్రటరీ సుధీర్ నవ భారత్ యూత్ కరుణ్, సింగన్నగూడెం గ్రామ ప్రజలు విద్యార్థులు పాల్గొన్నారు.

మేడే రోజు గ్రామ గ్రామాన ఎర్రజెండా ఎగరవేయాలి



- బీసీడబ్ల్యుఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రత్నాకరం కొటం రాజు

నవతెలంగాణ-భువనగిరి

ప్రపంచ కార్మికదినోత్సవం మేడే సందర్భంగా గ్రామ గ్రామాన కార్మిక ఎర్రజెండాలు ఎగరవేయాలని బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రత్నాకరం కోటంరాజు కార్మికులకు పిలుపునిచ్చారు. బుధవారం జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం స్థానిక సి ఐ టి యూ జిల్లా కార్యాలయంలో నిర్వహించారు..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎనిమిది గంటల పనికోసం 137 సంవత్సరాల క్రితం పోరాడి కార్మికులు సాధించుకున్నారని తెలిపారు. నేడు మోడీ బీజేపీ ప్రభుత్వం నాటి మేడే స్ఫూర్తిని పాతరెస్తూ కార్మికులు 12 గంటలు పని చేయాలని లేబర్ కోడ్ లు తెచ్చిందని విమర్శించారు. నాటి మేడే పోరాట అమరవీరుల స్ఫూర్తి తో గ్రామ గ్రామాన,పట్టణంలోని ప్రతి వార్డ్ లో ఎర్రజెండాలు ఎగరవేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు లేబర్ ఆఫీసుల్లో ఖాళీ పోస్టులను భర్తీ చేయాలన్నారు. ఈ సమావేశంలో సిఐటీయు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దాసరి పాండు, కల్లూరి మల్లేశం, బిసిడబ్ల్యుఎఫ్ జిల్లా అధ్యక్షులు గొరిగె సోములు, జిల్లా ఉపాధ్యక్షురాలు బొడ భాగ్య, రాష్ట్ర కమిటి సభ్యులు కూరెళ్ళ నర్సింహ, జిల్లా ఉపాధ్యక్షులు చుక్క రామచంద్రం, జిల్లా కోశాధికారి గాదె కృష్ణ జిల్లా నాయకులు తూటి వెంకటేశం,వంగాల మారయ్య,శివ,గునమోని రాములు,నెలికంటి నర్సింహ, బాబు పాల్గొన్నారు.

సూర్యాపేట సిగలో మరో మణిహారం

- సమీకృత విద్యుత్ సర్కిల్ కార్యాలయ భవనం మంజూరు
- ఒకే చోట సర్కిల్,డివిజన్,సబ్ డివిజన్, ఈ ఆర్ ఓ కార్యాలయాలు
- రూ.7కోట్లా 15 లక్షల మంజూరు
- జమ్మిగడ్డ 33/11 కేవీ ప్రాంగణంలో ఏర్పాటు,
- 30 న శంకుస్థాపన
- జిల్లా అభివృద్ధిపై విద్యుత్ శాఖమంత్రి జగదీశ్‌రెడ్డి మార్క్,



నవతెలంగాణ-సూర్యాపేట

సూర్యాపేట సిగలో మరో మణిహారం మెరవనుంది.సమీకృత విద్యుత్ సర్కిల్ కార్యాలయం మంజూరు అయ్యింది.ఈ మేరకు టీఎస్ఎస్పీడీసీఎల్ కార్యాలయం ఉత్తర్వులు జారీ చేసింది.ఒకే చోట సర్కిల్ (ఎస్ఈ) కార్యాలయం, డివిజనల్ ఇంజినీర్ కార్యాలయంతో పాటు సబ్ డివిజనల్ ఇంజినీర్ కార్యాలయం,ఈఆర్ఓ కార్యాలయం భవనాలు నిర్మించేందుకు గాను రూ.7కోట్లా 15 లక్షలా 61 వేల 885 రూపాయలను ప్రభుత్వం మంజూరు చేసింది. విద్యుత్ వినియోగ దారులకు అనువుగా ఒకే చోట విద్యుత్ కార్యాలయాలు ఉండే విదంగా మంత్రి జగదీష్ రెడ్డి ప్రత్యేక చొరవ చూపి మంజూరు చేయించారు.జిల్లా అభివృద్ధిపై మరోసారి తనదైన ముద్ర వేసుకున్నారు.ఒకే పని మీద విద్యుత్ కార్యాలయాల చుట్టూ తిరిగి కాలయాపన చేసుకోకుండా ఉండేందుకు చేసిన ఈ ఏర్పాటు పట్ల సర్వత్రా హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు. జిల్లా కేంద్రంలోని జమ్మిగడ్డ 33/11 కేవీ సబ్ స్టేషన్ ప్రాంగణంలో ఈ సమీకృత కార్యాలయ భవనాలు నిర్మించనున్నారు.ఈ మేరకు ఈ నెల 30 న భవన నిర్మాణ పనుల శంకుస్థాపనను మంత్రి జగదీష్ రెడ్డి చేతుల మీదుగా జరిపించేందుకు విద్యుత్ శాఖాధికారులు నిర్ణయించారు.కొత్తగా ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్ణయం మేరకు జిల్లాగా రూపాంతరం చెందిన సూర్యాపేటలో ఇప్పటికే మెడికల్ కళాశాల,సమీకృత కలెక్టర్ కార్యాలయ భవనాలు,యస్ పి కార్యలయం,ఇంటిగ్రేటెడ్ మార్కెట్ తో ప్రగతి వైపు పరుగులు పెడుతున్న విషయం తెల్సిందే.ఈ క్రమంలో జిల్లా కేంద్రంలో విద్యుత్ స్టోర్స్ ను మంజూరు చేయించడంతో మారుమూల రైతాంగానికి పని సులువుగా మారనున్నది.దానికి తోడు ఏకంగా జిల్లా కేంద్రంలో సమీకృత విద్యుత్ శాఖా కార్యాలబయాల భవనాలు నిర్మించడతో ఇకపై విద్యుత్ వినియోగ దారులకు పనులు సులభతరమవుతాయి.





నేడు పూలే, అంబేద్కర్ జన జాతర

నల్లగొండ: సమాజంలో అంతరాలను తొలగించుటకై తమ జీవితాంతం శ్రమించి ఉన్నత సమాజం కొరకు పోరాడిన మహాత్మ జ్యోతిబాపూలే, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జన జాతరను శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఎస్‌బీఆర్ ఫంక్షన్ హాల్ బోయావాడలో నిర్వహిస్తున్నట్లు కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున, వృత్తిదారుల సంఘం జిల్లా కన్వీనర్ గంజి మురళీధర్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి ఎస్‌బీఆర్ ఫంక్షన్ హాల్లో జాతరను ప్రారంభిస్తారని పేర్కొన్నారు. ముఖ్యఅతిథిగా ప్రముఖ అంబేద్కర్ వాది జేబీ రాజు, కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తప్పెట్ల స్కైలాబ్ బాబు, తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆర్ శ్రీరామ్ నాయక్ ,రిటైర్డ్ ఐఏఎస్ చోల్లేటి ప్రభాకర్, మాజీ మార్కెట్ చైర్మెన్ బోర్ర సుధాకర్, మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు చక్రహరి రామరాజు తదితరులు హాజరవుతారని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు విజయవంతం చేయాలని కోరారు.

పేదలకు అండ ఎర్రజెండా

- మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి
- సీపీఐ(ఎం)లో భారీగా చేరికలు

నవతెలంగాణ-దామరచర్ల



పేదలకు ఎల్లప్పుడూ ఎర్రజెండా అండగా ఉంటుందని, అందుకే కార్మికులు ఎర్రజెండా పక్షాన నిలుస్తున్నారని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి అన్నారు. మండలంలోని వాడపల్లి, బొల్లిగుట్ట తాండాలకు చెందిన రెండు వందల మంది ప్రజలు, కార్మికులు రంగారెడ్డి సమక్షంలో గురువారం సీపీఐ(ఎం)లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడాలన్నారు.కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చి తొమ్మిదేండ్లు పూర్తి అవుతున్నా ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి అమలు చేయలేదన్నారు. పెట్రోల్, డీజిల్, గ్యాస్ నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెంచుతూ పేద ప్రజల నడ్డి విరుస్తుందన్నారు. రైతు వ్యతిరేక, కార్మిక వ్యతిరేక చట్టాలను తీసుకొచ్చి కార్మికులను మరిన్ని కష్టాలకు గురిచేస్తున్నారన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేస్తూ మళ్ళీ బానిసత్వంలోకి నెట్టివేస్తుందన్నారు. వీటన్నిటిపై ప్రజలంతా ఐక్యంగా ఉద్యమాలు కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా గ్రామాలకు చెందిన బాలు, లాలు, చారి, సైదా, బాలు నాయక్, తమ్మిశెట్టి నాగరాజు, శ్రీను, ఆంజనేయులు,వేముల శివక్రిష్ణ,తురక వెంకట బాలక్రిష్ణ,వేముల మల్లిఖార్జున్, మహంకాళి నాగేంద్రబాబు తదితరులు పార్టీలో చేరారు. వారికి మాజీ ఎమ్మెల్యే రంగారెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, జిల్లా నాయకులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి మాళోతు వినోద్, నాయకులు పాపానాయక్, దయానంద్, శ్రీను నాయక్, బాల సైదులు, ఖాజా తదితరులు పాల్గొన్నారు.

ముమ్మరంగా ధాన్యం కొనుగోళ్లు

- రాష్ట్ర పౌర సరఫరాల కమిషనర్ అనిల్ కుమార్
- జిల్లాలో ధాన్యం కొనుగోళ్ల పై సంతృప్తి

నవతెలంగాణ-నార్కట్‌పల్లి/ నల్లగొండ కలెక్టరేట్

జిల్లాలో యాసంగిలో వేగవంతంగా ముమ్మరంగా ధాన్యం కొనుగోళ్లు నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర పౌర సరఫరాల కమిషనర్ అనిల్ కుమార్ తెలిపారు. గురువారం ఆయన నార్కట్‌పల్లిలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన పరిశీలించారు. నార్క ట్‌పల్లి మండల కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రంను ఆయన సందర్శించి ధాన్యం, కొనుగోళ్లు, లోడింగ్, కనీస సౌకర్యాలు పరిశీలించి రైతులు, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో పీఏసీఎస్, ఐకేపీ ద్వారా 346 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి 19,535 మంది రైతుల నుండి 1,59,040 మెట్రిక్ టన్నుల ధాన్యం రైతుల నుండి కొనుగోలు చేసినట్లు వెల్లడించారు. జిల్లాలో పౌర సరఫరాలు శాఖ, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ, సహకార శాఖ లు, సంబంధిత అధికారులు అందరూ సమన్వయంతో ఒక టీమ్ గా పని చేస్తున్నారని,జిల్లాలో ధాన్యం కొనుగోళ్లు,సేకరణ పట్ల ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే మిల్లులకు తరలించాలని,మిల్లర్లు ధాన్యం అన్ లోడింగ్ చేసుకోవాలని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో వేసవి ఎండల దృష్ట్యా రైతులకు నీడ వసతి కల్పించేలా టెంటు, త్రాగునీరు, కనీస సదుపాయాలు కల్పించాలని కోరారు. నల్లగొండ పట్టణంలోని రామ లక్ష్మణ్ రైస్ మిల్లును సందర్శించి ధాన్యం అన్లోడింగ్ పరిశీలించారు. కొనుగోలు కేంద్రం నుండి వచ్చిన వెంటనే ధాన్యము మిల్లర్లు అన్లోడింగ్ జాప్యం లేకుండా దిగుమతి చేసుకోవాలని మిల్లర్లను సహకరించాలని ఆయన కోరారు. ఆయనతో పాటు అదనపు కలెక్టర్ భాస్కరరావు, జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేశ్వర్లు, జిల్లా పౌర సరఫరాల డీఎం.నాగేశ్వర్‌రావు, జిల్లా సహకార అధికారి శ్రీనివాస్ డిప్యూటీ తాసిల్దార్ మురళీమోహన్, గిరిదావర్ వరుణ్ తదితరులు ఉన్నారు.

మేడే వారోత్సవాలను జయప్రదం చేయండి

- సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి

నవతెలంగాణ-నకిరేకల్



ప్రపంచ కార్మికుల దినోత్సవాన్ని పురస్కరించుకొని మే ఒకటి నుండి ఏడు వరకు మేడే వారోత్సవాలను ఘనంగా నిర్వహించాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తుమ్మల వీరారెడ్డి పిలుపునిచ్చారు. గురువారం స్థానిక నర్ర రాఘవరెడ్డి భవనంలో సీఐటీయూ మండల జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేడే ఉత్సవాలను కుల, మతాలకు అతీతంగా నిర్వహించుకునేందుకు ఏకైక పోరాట దినం మేడే అని పేర్కొన్నారు. కార్మికులందరూ ఐక్యంగా నిర్వహించుకోవాలని పేర్కొన్నారు. బీజేపీ ప్రభుత్వం ఎనిమిది గంటల పనిని 12 గంటలకు పెంచిందన్నారు. మే 1న నకిరేకల్ నియోజకవర్గ కేంద్రంలో జండా ఆవిష్కరణలు జరుపుకొని పట్టణంలో పెద్ద ఎత్తున మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు ఒంటెపాక వెంకటేశ్వర్లు, నాయకులు తాడువాయి రాములు, వీరయ్య, కృష్ణ, మల్సూరు, నాగార్జున, రమేషు, నరసింహ, యాదగిరి, శ్రీను, వెంకన్న, సైదులు, లింగయ్య పాల్గొన్నారు.

చిట్యాలటౌన్ : మే 1 నుండి 7వ తేదీ వరకు జరగనున్న మేడే వారోత్సవాలను విజయవంతం చేయాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వీరారెడ్డి పిలుపునిచ్చారు. చిట్యాలలో గురువారం స్థానిక మేకల లింగయ్య స్మారక భవనంలో నిర్వహించిన సీపీఐ(ఎం) మండల కమిటీల సంయుక్త సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. నారబోయిన శ్రీనివాసులు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య, జిట్ట సరోజ, రూరల్ మండల కార్యదర్శి అరూరి శీను, పార్టీ సీనియర్ నాయకులు పామనుగుల్ల అచ్చాలు, శీలా రాజయ్య, మండల నాయకులు ఐతరాజు నర్సింహ, లడే రాములు, రుద్రారపు పెద్దులు, మెట్టు నర్సింహ, నకిరేకంటి రాములు, బొబ్బిలి సుధాకర్ రెడ్డి, ఉయ్యాల సత్తయ్య, కందగట్ల గణేష్, ఐతరాజు యాదయ్య నరసింహ తదితరులు పాల్గొన్నారు.

చలో హైదరాబాద్‌ను జయప్రదం చేయండి

- సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య

నవతెలంగాణ-మర్రిగూడ



ఈనెల 29న నిర్వహించే చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య పిలుపునిచ్చారు. గురువారం మర్రిగూడ మండలం శివన్నగూడ గ్రామంలో హమాలీ కూలీలతో చలో హైదరాబాద్ వాల్ పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. చలో హైదరాబాద్‌లో భాగంగా లేబర్ కమిషన్ కార్యాలయం ముట్టడి కార్యక్రమం ఉంటుందని,హమాలీలు అధిక సంఖ్యలో పాల్గొనాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హమాలీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు అబ్బనగోని యాదయ్య, గొట్టి వెంకటయ్య, మోర యాదయ్య, మానుపాటి యాదయ్య,రాజిరెడ్డి,వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.



రెజ్లర్లకు న్యాయం చేయాలి

- ప్రజాసంఘాలపోరాట వేదిక

నవతెలంగాణ-నల్లగొండ

ఢిల్లీలో పోరాడుతున్న రేజర్లకు న్యాయం చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కంభంపాటి శంకర్ కోరారు. గురువారం ప్రజాసంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో పట్టణంలో దొడ్డి కోమరయ్య భవన్ దగ్గర నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డబ్ల్యూఎఫ్ఐ అధ్యక్షుడు, బీజేపీ ఎంపీ బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్‌కు వ్యతిరేకంగా ఢిల్లీలో జంతర్మంతర్ వద్ద రేజ్లర్లు నిరసన తెలుపుతున్నారు. డబ్ల్యూఎఫ్ఐ చీఫ్‌తో పాటు అందులో పని చేస్తున్న మరికొందరు కోచ్‌లు తమపై లైంగిక వేధింపులు పాల్పడ్డారని ఆరోపించారు. ప్రముఖ మహిళా రేజ్లర్లు ఫిర్యాదు చేసిన ఢిల్లీ పోలీసులు కనీసం కేసు కూడా నమోదు చేయకపోవడం విచారకరమన్నారు. సుప్రీంకోర్టు జోక్యం చేసుకున్నా కూడా స్పందన లేదని తెలిపారు. అగ్రశ్రేణి క్రీడాకారులు న్యాయం చేయాలని ఆందోళన చేస్తున్న కేంద్ర ప్రభుత్వం బీజేపీ ఎంపీని రక్షించేందుకు ప్రయత్నం చేస్తుందని ఆరోపించారు. రెజ్లర్లు చేస్తున్న పోరాటానికి అఖిలభారత స్థాయిలో ప్రజాసంఘాల నాయకులు వారి ఆందోళనకు మద్దతు తెలిపి దేశవ్యాప్తంగా నిరసన జరుగుతుందని చెప్పారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా నిందితులపై ఫోక్సో చట్టం ప్రకారం శిక్షించాలి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఆకారపు నరేష్ ప్రజా సంఘాల నాయకులు మన్నె శంకర్, కుడ్తాల సైదులు, రేణుక, అనిత, రమ్య, భవాని, బొడ్డుపల్లి సైదులు, రఘు ,నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ వేతనాలు చెల్లించాలి

- వ్యకాస రాష్ట్ర కార్యదర్శి నారిఐలయ్య

నవతెలంగాణ-నకిరేకల్



గత ఏడాది పనిచేసిన ఉపాధి కూలీలకు నేటికీ వేతనాలు ఇవ్వకపోవడం దుర్మార్గమని, వెంటనే పెండింగ్ వేతనాలు చెల్లించాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారీ ఐలయ్య డిమాండ్ చేశారు. గురువారం శాలిగౌరారం మండలంలోని ఆకారం గ్రామంలో ఉపాధి హామీ కార్మికులతో ఆయన మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న ఉపాధి చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం బడ్జెట్లో గత ఏడాది కంటే 50శాతం నిధులు తగ్గించిన ఫలితంగా పనులకు వేతనాలు రాక కార్మికులు ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రెండు సార్లు హజరు వేసే విధానం తెచ్చి కార్మికులను చట్టానికి దూరం చేసే దుర్మార్గమైన ఆలోచనను కేంద్ర ప్రభుత్వం విరమించు కోవాలని డిమాండ్ చేశారు. వ్యవసాయంలో యంత్రాలు రావడంతో కూలీలకు పనులు లేకుండా పోయాయని ఈ చట్టం ద్వారా పనులు దొరుకుతున్నాయని దీనివల్ల కొంత ఆర్థిక విసులుబాటు కలుగుతుందన్నారు. వ్యవసాయంలో యంత్రాలు రావడంతో కూలీలకు పనులు లేకుండ పోయాయని ఈ చట్టం ద్వారా పనులు దొరుకుతున్నయని కొంత అర్థిక వాసులు బాటు కలుగుతుందని తెలియజేశారు. మండుతున్న ఎండలను దృష్టిలో పెట్టుకొని రెండు పూటల పని కాకుండా ఒక్క పూట పని పెట్టాలని, వేతన బకాయిలు చెల్లించాలని ఉచిత భీమా సౌకర్యం, ప్రమాదంలో చనిపోయిన కూలీలకు 10 లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యకాస మండల కార్యదర్శి.మక్క బుచ్చి రాములు, నాయకులుఇస్మాయిల్ సైదులు ఐలయ్య కరుణ లోకసాని ఆంజనేయులు కార్మికుల భారతమ్మ తోటకూర సాయిలు గడపాటి దుర్గమ్మ పాల్గొన్నారు.

ఉపాధి కూలీలకు పనులు కల్పించాలి

- సమీక్షా సమావేశంలో అదనపు కలెక్టర్

నవతెలంగాణ-మిర్యాలగూడ



ఉపాధి కూలీలకు అధికంగా పనులు కల్పించాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఖుష్బుగుప్తా ఆదేశించారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మిర్యాలగూడ దామరచర్ల ఉపాధి హామీ సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుత వేసవి కాలంలో అన్ని గ్రామాలలో ఉన్న కూలీలకు ప్రతిరోజు పని కల్పించాలని సూచించారు. ఉదయం 7 గంటల నుండి 11 గంటల వరకు వారితో పనులు చేయించాలని కోరారు. ఇప్పటికే గ్రామాల్లో చెరువు పూడికలు ఇంకుడు గుంతలు ఇతర పనులను గుర్తించారని ఆ పనులను ఉపాధి కూలీలతో చేయించాలన్నారు. ఉపాధి కూలీలకు ఎక్కువ వేతనం వచ్చే విధంగా పనులు కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ఎంపీడీవోలు వీరారెడ్డి, జానయ్య, ఏపీవోలు శశికళ, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మాస్ కాపీయింగ్ జరగకుండా చూడాలి

ఓపెన్ పరీక్షల పరిశీలన

పరీక్షల్లో మాస్ కాపీయింగ్ జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఖుష్బుగుప్తా ఆదేశించారు. ఓపెన్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల మిర్యాలగూడ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బకల్వాడల నందు ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాలను గురువారం ఆమె తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పరీక్షా కేంద్రాలలో ఫ్యాన్లు లైట్లు తప్పనిసరిగా ఉండాలని మండల విద్యాధికారిని ఆదేశించారు. పరీక్షలకు ముందు పురుషులను మహిళలను వేరువేరుగా పూర్తిస్థాయిలో స్క్రీనింగ్ చేసి గదులకు పంపాలని పేర్కొన్నారు. మాస్ కాపీ జరగకుండా సిట్టింగ్ స్క్వాడ్స్, ఫ్లయింగ్ స్క్వాడ్స్ తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఆమె వెంట మండల విద్యాధికారి ఎం. బాలాజీ నాయక్, మండల పంచాయతీ అధికారి వీరారెడ్డి ఉన్నారు.

రైతులు ప్రతి అంశంపై అవగాహన పెంచుకోవాలి

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



రైతే రాజు రైతులు సమాజంలో ఉన్న ప్రతి అంశంపై అవగాహన పెంచుకోవాలని నల్లగొండ జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం.నాగరాజు పేర్కొన్నారు. తెలంగాణ స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ, హైదరాబాద్ చైర్మెన్ న్యాయ సేవ అధికార సంస్థ, నల్గొండ సూచనల మేరకు నార్కట్ పల్లి లోని రైతు వేదిక వద్ద వ్యయసాయ న్యాయ సలహ కేంద్రం (అగ్రి లీగల్ ఎయిడ్ క్లినిక్)ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తము పండించే పంటపై పూర్తిస్థాయిలో అవగాహన పెంచుకొని ఫెర్టిలైజర్ షాపుల్లో విత్తనాలు ఎరువులు కొనుగోలు చేసేటప్పుడు తయారు తేదీని ముగింపు తేదీని పరిశీలించడంతోపాటు తప్పనిసరిగా రసీదులు పొందాలని సూచించారు. ఈ సమావేశంలో మొదటి అదనపు జిల్లా జడ్జి ఏ.జయరాజు, రెండొవ అదనపు జిల్లా జడ్జి, బీ.తిరుపతి, నల్లగొండ న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి బీ.దీప్తి, వ్యవసాయ సంయుక్త సంచాలకులు వై.సుచరిత, గ్రామ సర్పంచ్మె దూదిమెట్ల స్రవంతి , జిల్లా వైశాధికారి హుస్సేన్ల బాబు, డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు శ్రీధర్‌రెడ్డి, మండల వ్యవసాయ అధికారి గిరి ప్రసాద్, వ్యవసాయ విస్తరణ అధికారులు రైతులు ఫెర్టిలైజర్ షాపు యజమానులు పాల్గొన్నారు.

ఉద్యోగాలను రెగ్యులర్ చేయాలని ధర్నా

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



రాష్ట్ర ప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీ ప్రకారం తమ ఉద్యోగాలను రెగ్యులర్ చేయాలని కోరుతూ జూనియర్, ఔట్‌సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులు గురువారం జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు పంచాయతీ కార్యదర్శులు మాట్లాడుతూ గతంలో రాష్ట్ర ప్రభుత్వం నాలుగు సంవత్సరాల సర్వీసు పూర్తి చేసుకున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శుల ఉద్యోగాలను రెగ్యులర్ చేస్తామని హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ జూలై 2021 అసెంబ్లీ సాక్షిగా ఇచ్చిన హామీ మేరకు నాలుగు సంవత్సరాల సర్వీసును పరిగణలోకి తీసుకొని ఉద్యోగాలను రెగ్యులర్ చేయాలని కోరారు. అవుట్సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులను జూనియర్ పంచాయతీ కార్యదర్శులుగా క్రమబద్ధీకరించాలని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగాలను క్రమబద్ధీకరించని పక్షంలో నేటి నుండి సమ్మెలోకి వెళ్లనున్నట్లు తెలిపారు. అందులో భాగంగా గత 13వ తేదీన పంచాయతీరాజ్ కమిషనర్ కు, 15న జిల్లా కలెక్టర్లకు సమ్మె నోటీస్ ఇచ్చినట్లు తెలిపారు. ఉద్యోగాలను క్రమబద్ధీకరించని పక్షంలో నేటి నుండి రాష్ట్రవ్యాప్తంగా సమ్మె చేయనున్నట్లు స్పష్టం చేశారు. ధర్నా అనంతరం కలెక్టరేట్ ఏవోమోతిలాల్, డిపిఓ విష్ణువర్ధన్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ధర్నాకు ముందు పట్టణంలోని ఎన్జీ కళాశాల నుండి కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జూనియర్ పంచాయతీ కార్యదర్శుల నాయకులు టీ. ఉపేందర్ రెడ్డి, బీ. వెంకన్న, సతీష్ గౌడ్, నరేష్, మధు కుమార్, తదితరులు పాల్గొన్నారు.

జూన్ 5 నుంచి రేషన్ డీలర్ల సమ్మె

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



తెలంగాణ రాష్ట్ర ప్రజా పంపిణీ వ్యవస్థలో క్షేత్ర స్థాయిలో పనిచేస్తున్న 17,200 మంది రేషన్ డీలర్లు చాలీచాలని కమిషన్లతో పనిచేస్తూ ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్న క్రమంలో పోషణ భారం భరించలేక తప్పనిసరి పరిస్థితుల్లో 05 జూన్ 2023 రాష్ట్రవ్యాప్తంగా రేషన్ డీలర్లు సమ్మెకు సిద్ధమవుతున్నట్లు జిల్లా ప్రధాన కార్యదర్శి వైద్యుల సత్యనారాయణ పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలో సమ్మె సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం గత తొమ్మిది సంవత్సరాల నుండి రేషన్ డీలర్ల న్యాయమైన కోరికలను తీర్చటంలో విఫలమైనందున వెంటనే ప్రభుత్వం డీలర్ల నాయకులతో చర్చలకు పిలిపించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల జూన్ ఐదో తారీకు నుండి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రేషన్ డీలర్లు సమ్మెలోకి వెళ్తున్నామని ప్రకటించారు. ఈ సమావేశంలో భువనగిరి జిల్లా అధ్యక్షులు వెలగల రాజయ్య, సూర్యాపేట జిల్లా అధ్యక్షులు చక్రహరి నాగరాజు, నల్లగొండ జిల్లా కోశాధికారి కోటగిరి సూర్యనారాయణ, నల్లగొండ డివిజన్ అధ్యక్షులు పులిచింతల సత్తిరెడ్డి, మిర్యాలగూడ డివిజన్ అధ్యక్షులు పగిళ్ల వెంకటేశ్వర్లు, కోదాడ డివిజన్ అధ్యక్షులు కే శ్రీనివాస్, కోయల వెంకటేశం, తవిటి మల్లారెడ్డి, నార్కట్పల్లి మండల అధ్యక్ష కార్యదర్శులు ఉపేందర్, సిగ బిక్షం, చిలకల జనార్దన్, సముద్రాల యాదయ్య, సత్యం, కృష్ణయ్య, వెంకట్ రెడ్డి, వెంకట్, శివరావు, పాండయ్య, తీగల అశోక్, గొల్లపూడి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లండి

అదనపు కలెక్టర్‌కు వీఓఏల వినతి

నవతెలంగాణ-మిర్యాలగూడ



మా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారాన్ని కృషి చేయాలని వీఓఏలు అదనపు కలెక్టర్ ఖుష్బు గుప్తకు వినతిపతన అందజేశారు. గురువారం మిర్యాలగూడకు వచ్చిన ఆమెను స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో కలిసి వినతి పత్రం అందజేశారు. గత పక్షం రోజులుగా సమస్యలు పరిష్కరించాలని సమయ చేస్తున్నామని తెలిపారు. వినతిపత్రం సమర్పించిన వారిలో వివోఏల సంక్షేమ సంఘం అధ్యక్షురాలు కప్పల లక్ష్మి, ప్రధాన కార్యదర్శి చంద్రకళ, కోశాధికారి బానోతు జాన్ నాయక్, నాయకులు మట్టపల్లి శేఖర్, సుహాసిని లక్ష్మీపార్వతి నాగమణి తదితరులు పాల్గొన్నారు.

అడవిదేవులపల్లి : కనీస వేతనం అమలు చేయాలని ఎంపీడీవో కార్యాలయం వద్ద గురువారం 11వ రోజు వంట వార్పు కార్యక్రమం చేస్తూ ఐకేపీ, వీఓఏలకు నిరవధిక సమ్మె నిర్వహించారు. ఈ సందర్భంగా అడవిదేవులపల్లి మండల కమిటీ అధ్యక్షుడు కుర్ర నాగ నాయక్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నర్మదా, జ్యోతి, ముని, భ్రమరాంబ, వెంకట్ ,భవాని, పుష్ప ,చెన్నయ్య, దుర్గ తదితరులు పాల్గొన్నారు

త్రిపురారం : మండల కేంద్రంలో వివోఏలు గత 11 రోజులుగా నిరావధిక సమ్మె నిర్వహిస్తున్నారు. వీవోఏలకు మద్దతుగా గురువారం సీఐటీయూ జిల్లా అధ్యక్షులు లక్ష్మీనారాయణ మద్దతు తెలియజేశారు. అనంతరం మాట్లాడుతూ వీవోఏలు చేస్తున్న నిరావధిక సమ్మె న్యాయమైనదని వీరి డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం కచ్చితంగా అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల సిఐటియు నాయకుడు నర్సిరెడ్డి, శ్రీను, గ్రామపంచాయతీ సిఐటియు జిల్లా అధ్యక్షులు పి సాంబయ్య, రెడ్డీస్ ల్యాబ్ సిఐటియు నాయకులు సుధాకర్, వివో ఏ మండల అధ్యక్షులు పి సైదులు, కార్యదర్శి సిహెచ్ పుష్పలత, అనిత, నాగమణి, స్వామి, కుమారి తదితరులు పాల్గొన్నారు.

కేతపల్లి : వీఓఏలకు గౌరవ వేతనం రూ. 26000 ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ నకిరేకల్ నియోజకవర్గ ఇన్‌చార్జి దైద రవీందర్ అన్నారు. కేతేపల్లి మండల కేంద్రంలో గురువారం వీఓఏల సంఘం ఆధ్వర్యంలో వారి సమస్యల పరిష్కారం కోసం చేస్తున్న సమ్మెకు ఆయన సంఘీభావం తెలిపి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కేతేపల్లి సింగిల్ విండో చైర్మెన్ బోళ్ల వెంకట్ రెడ్డి , కేతేపల్లి ఎంపీపీ పెరుమాళ్ళ శేఖర్, కేతేపల్లి మండల అధ్యక్షుడు కంపాసాటి శ్రీనివాస్ యాదవ్, ఎంపీటీసీ గాజుల ప్రమీల ప్రభాకర్, . కొప్పోలు గ్రామ శాఖ అధ్యక్షుడు కప్పల సైదులు, కొండకింది గూడెం గ్రామ శాఖ అధ్యక్షుడు లగిశెట్టి శేఖర్, కొత్తపేట గ్రామ శాఖ అధ్యక్షుడు అంజయ్య, మండల మహిళా అధ్యక్షురాలు నకిరేకంటి మంగమ్మ అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

చండూర్ : వివోఎల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో కొనసాగుతున్న సమ్మె గురువారం 11 రోజు చేరుకుంది. నిరసనలో భాగంగా మొక్కలపై కూర్చొని సమ్మె తెలిపారు. ఈ కార్యక్రమానికి ఏఐసీసీ సభ్యురాలు పాల్వాయి స్రవంతిరెడ్డి మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు పి.యాదగిరి ,మానుక ఆహల్య పెండ్యాల లలిత,మిట్టపల్లి అరుణ,లెంకల రాణి, బోయపల్లి అమృత, దొంతగాని శశికళ, జక్కలి యాదమ్మ, ఇడెం పుష్ప కుమారి, తదితరులు పాల్గొన్నారు.



జాబ్ మేళాకు భారీ స్పందన

నవతెలంగాణ-మిర్యాలగూడ

వివిధ పట్టణాలలో బ్యాంకులు ఏర్పాటు చేయబోతున్న స్పందన స్ఫూర్తి ఫైనాన్స్ లిమిటెడ్ వారు ఫీల్డ్ ఆఫీసర్ ఉద్యోగ నియమాకాలకు కేఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్లేస్మెంట్ సెల్ ఆధ్వర్యంలో గురువారం జాబ్ మేళాను నిర్వహించారు. ఉద్యోగ నియామకాల ఎంపికలో 120మంది నిరుద్యోగులు ఇంటర్వ్యూలకు హాజరయ్యారు. నిరుద్యోగులు విద్యార్థుల నుండి భారీ స్పందన వచ్చింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బిక్షమయ్య మాట్లాడుతూ పిల్డ్ ఆఫీసర్ ఉద్యోగానికి సెలెక్ట్ అయిన 45 మంది కి అభినందనలు తెలిపారు. కేఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్వర్యంలో రాబోయే రోజులలో మరిన్ని ప్లేస్ మెంట్స్‌కు సిద్ధమవుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్లేస్ మెంట్ సెల్ కో ఆర్డినేటర్ ఈ. రాంరెడ్డి, స్పందన స్ఫూర్తి ఫైనాన్స్ లిమిటెడ్ వైస్ ప్రెసిడెంట్ బీ. నాగేశ్వర రావు, క్లస్టర్ మేనేజర్ రఫిక్, టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్ పాల్గొన్నారు.

సమ్మెకు సిద్ధమవుతున్న పంచాయతీ కార్యదర్శులు

నవతెలంగాణ-చిట్యాలటౌన్

గ్రామపంచాయతీ పాలనలో కీలకభూమిక పోషించే పంచాయితీ కార్యదర్శులు 28 నుండి సమ్మెకు సిద్ధమవుతున్నారు. ముందుగా మూడు సంవత్సరాల ప్రొబెషనరీ కాలం అని చెప్పి ఆ తర్వాత ఒక సంవత్సరం పెంచి నేటి వరకు కూడా తమను రెగ్యులర్ చేయకపోవడం విచారకరమని అంటున్నారు. అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని అమలుపరచాలని వారు డిమాండ్ చేస్తున్నారు. అధికారిక వాట్సాప్ గ్రూపుల నుండి కూడా పంచాయితీ కార్యదర్శులు వైదొలగారు.

పంట పొలాలను పరిశీలించిన అధికారులు

నవతెలంగాణ -అర్వపల్లి

మండలంలోని కోమటిపల్లి సూర్య నాయక్ తండ వడగండ్ల వానతో పూర్తిగా రాలిపోయిన వరి పంట పొలాలను జెడ్పి సీఈవో సురేష్ కుమార్ పరిశీలించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో నష్టపోయిన వరి పంట వివరాలను వ్యవసాయ అధికారులు పరిశీలించి నివేదికను తయారు చేస్తున్నారన్నారు. ఆయన వెంట ఎంపీడీవో ఉమేష్ చారి ఎంపీ ఓ ఉపేంద్ర ఏఈఓ సత్యం సునీత గ్రామ సర్పంచ్ నరసయ్య రైతులు ఉన్నారు.



అనుదినం జనస్వరం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

సూర్యాపేట

బియ్యం పంపిణీ

నవ తెలంగాణ- నూతనకల్

మండల పరిధిలోని యడవెల్లి గ్రామానికి చెందిన బయ్య (గొల్ల) బుచ్చయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. గురువారం బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గాజుల తిరుమలరావు మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి క్వింటా బియ్యాన్ని పంపిణీచేశారు. .ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొచ్చర్ల బాబు, రైతుబంధు కోఆర్డినేటర్ తూముల వెంకటేశ్వరరావు, గ్రామ శాఖ అధ్యక్షులు బొడ్డు వెంకన్న, వార్డు సభ్యులు భయ్యలింగయ్య,గాజుల ఉపేందర్,దాసరి బాబురావు, చైర్మన్ తలారి భద్రయ్య, సంద జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

మేడే వారోత్సవాలను జయప్రదం చేయండి

- సీపీఐ(ఎం(జిల్లాకార్యదర్శి వర్గసభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు

నవతెలంగాణ-తిరుమలగిరి

ప్రపంచ కార్మికుల దినోత్సవం మేడే సందర్భంగా మే 1 నుండి7 వరకు వాడవాడలా మేడే ని ఘనంగా నిర్వహించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు పిలుపునిచ్చారు. గురువారం స్థానిక తిరుమలగిరి పట్టణ కేంద్రంలో జరిగిన మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ 1886వ సంవత్సరంలో 18 గంటల పని విధానానికి వ్యతిరేకంగా 8 గంటల పని దినాలు కావాలని నాడు అమెరికాలోని చికాగో నగరంలో యాజమాన్యానికి వ్యతిరేకంగా సమ్మె చేసి రక్తం చిందించి కార్మికులు ఐక్యంగా పోరాడి ప్రాణ త్యాగం చేసి 8 గంటల పని విధానాన్ని సాధించుకోవడం జరిగిందన్నారు. నాటి చికాగో అమరవీరుల స్పూర్తితో నేడు దేశంలో బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిన 12 గంటల పని విధానానికి వ్యతిరేకంగా కార్మికులు పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన లేబర్ కోడ్ రద్దు అయ్యేంతవరకు అలుపెరుగని పోరాటాలకు కార్మిక వర్గం సిద్ధం కావాలన్నారు. పార్టీకి సంబంధం ఉన్న అన్ని గ్రామాలలో, ఆవాసాలలో పట్టణంలోని అన్ని వార్డులలో మే డే సందర్భంగా పార్టీ జెండాలను ఎగరవేయాలని కోరారు. మేడే ప్రాధాన్యతను వివరిస్తూ అన్ని గ్రామాలలో పార్టీ జనరల్ బాడీ సమావేశాలను నిర్వహించి కార్మికులను, పార్టీ కార్యకర్తలను మేడే సన్న హకానికి సిద్ధం చేయాలని పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి గుమ్మడవెల్లి ఉప్పలయ్య, మండల కమిటీ సభ్యులు రాయిల రాజ్ కుమార్, మిట్టపల్లి లక్ష్మి, నిర్మల యాకయ్య, తదితరులు పాల్గొన్నారు.

పెన్‌పహాడ్ : చికాగో నగర అమర వీరుల స్పూర్తి తో మోదీ కార్మిక వ్యతిరేక విధానాలపై వాడవాడలా మేడే వారోత్సవాలు ఘనంగా నిర్వహించాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు రణపంగ కృష్ణ పిలుపునిచ్చారు.మండల కేంద్రంలో గురువారం నిర్వహించిన భవన నిర్మాణ కార్మికుల సమావేశంలో ఆయన



తిరుమలగిరి

పాల్గొని మాట్లాడుతూ మేడే వారోత్సవాలలో ప్రతి కార్మిక సంఘ సభ్యులు సిఐటీయూ జెండాలు ఎగురవేయాలని విజ్ఞప్తి చేశారు. 8 గంటల పనిరోజుల కోసం సాగిన మహత్తర పోరాటంలో అమరులైన కార్మిక నాయకుల పోరాటాన్ని విస్మరించి నేడు దేశంలో మోదీ ప్రభుత్వం కార్మికులను తిరిగి 200 సవంత్సరాల నాటి పరిస్థితికి తీసుకొనివచ్చి 12 గంటలు పని తీసుక వస్తున్నారని విమర్శించారు. లేబర్ కోడ్లు తెచ్చి పోరాడి సాధించుకున్న కనీసం వేతన చట్టం, పనిభద్రత చట్టం పిఎఫ్, ఈఎస్ఐ లాంటి చట్టాలు లేకుండా చేస్తున్నారని విమర్శించారు. మనుషుల మధ్య మతం పేరుతో చిచ్చుపెట్టి ఐక్యతను దెబ్బ తీసుస్తున్నారని, రానున్న కాలంలో ఐక్య పోరటాలు ద్వారానే చట్టాలు కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. కార్మిక వ్యతరేక పార్టీలు కూడా మేడేలు చెయడం సిగ్గు చేటన్నారు. కార్మికులను మోసం చెసే సంఘాల పట్ల కార్మికులు అప్రమత్తంగా ఉండాలని కోరారు. మండలంలోని అన్ని గ్రామాల్లో వాడవాడనా మేడే సందర్భంగా వారం రోజుల పాటు ఆట, పాట, కవి సమ్మేళనలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షులు షేక్ భాష, వలపట్ల కృష్ణ, పొంగుల యాదగిరి, మామిడి హుస్సేన్, గణేష్, వెంకటమ్మ, లక్ష్మమ్మ, తదితరులు పాల్గొన్నారు.

పాలకీడు : పాలకీడు మండలంలో మేడే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తామని సీపీఐ(ఎం) పార్టీ మండల కమిటీ స్పష్టం చేసింది. గురువారం పి ఏ సి ఎస్ వైస్ చైర్మన్ పగడాల మట్టేష్ అధ్యక్షతన పార్టీ మండల కమిటీ సమావేశం జరిగింది.ఈ సమావేశంలో ఆ పార్టీ మండల కార్యదర్శి కందగట్ల అనంత ప్రకాష్ మాట్లాడుతూ, మే ఒకటో తేదీన పాలకవీడు మండల కేంద్రంలో పెద్ద ఎత్తున మేడే ఉత్సవాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాల నుండి సిపిఎం నాయకులు,కార్యకర్తలు, అభిమానులు సంఘటిత,అసంఘటితరంగ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ప్రతి గ్రామంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మే ఏడో తారీఖు వరకు మేడే వారోత్సవాలను నిర్వహించాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో సిపిఎం పార్టీ మండల నాయకులు మాతంగి ఏసురత్నం, ఆర్లపూడి వీరభద్రం, దిద్దకుంట పురుషోత్తం రెడ్డి,మల్లారెడ్డి,పాలకవీడు శాఖ కార్యదర్శి కొండ పెద్ద ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

కోదాదరూరల్ : మే డే ను విజయవంతం చేయాలి అని తెలంగాణ మెడికల్ అండ్ పబ్లిక్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి యాతాకుల మధుబాబు అన్నారు. గురువారం పట్టణంలోని పాత ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జరిగిన భారత రాష్ట్ర ట్రేడ్ యూనియన్(బి ఆర్ ఎస్ అనుబంధ సంస్థ) భారత రాష్ట్ర సమితి కార్మిక విభాగం(బి.ఆర్.టి.యు) ఆధ్వర్యంలో నిర్వహించబోయే మేడే వేడుకలకు అన్ని రంగాల్లో పనిచేస్తున్న ట్రేడ్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శుల తో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మేడే వేడుకలను అన్ని రంగాల కార్మిక సంఘాలు పాల్గొని విజయవంతం చేయాలని, కేంద్ర ప్రభుత్వం అనేక కార్మిక వ్యతిరేక చట్టాలను తెస్తూ అనేక సంస్థలను ప్రైవేటుపరం చేస్తుందని అటువంటి కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలని అన్నారు.ఈ కార్యక్రమంలో నయీమ్, గ్రామీణ వైద్యుల యూనియన్, మెడికల్ పబ్లిక్ హెల్త్ యూనియన్ ల నాయకులు శేషు, వెంకటేశ్వర్లు అబ్దుల్ భూతం శీను, కాంతారావు, విజయ్, అబ్దుల్ ,విజయలక్ష్మి, అరుణ, కళమ్మ, శైలజ, వరమ్మ ఇతర నాయకులు పాల్గొన్నారు.

తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ కుటుంబ సంక్షేమ నిధిలో చేరండి

- రాష్ట్ర ఉపాధ్యక్షులు సిహెచ్.రాములు

నవ తెలంగాణ-సూర్యాపేట

తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ కుటుంబ సంక్షేమ నిధిలో టీఎస్‌యూటీఎఫ్ సభ్యులు తప్పక చేరాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సిహెచ్.రాములు ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు.గురువారం స్థానిక కార్యాలయంలో కుటుంబ సంక్షేమ నిధి విధి విధానాలపై జరిగిన డివిజన్ సమావేశంలో ఆయన మాట్లాడారు.నూతన విద్యా విధానాన్ని రద్దు చేయాలని, నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం తొలగించిన పాఠ్యాంశాలను చేర్చాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.డీఏ బకాయిలు,పీఆర్సీ బకాయిలు , పెండింగ్ బిల్లులను చెల్లించాలని పేర్కొన్నారు. పాఠశాలల్లో నైట్ వాచ్ మెన్ ను నియమించాలని కోరారు. పెంచిన మధ్యాహ్న భోజన



రేట్లను అమలు చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో కోశాధికారి జి వెంకటయ్య, జిల్లా కార్యదర్శులు ఎస్కే సయ్యద్ బి ఆడం, వెలుగు రమేష్,వి.ఓ.టి.టి కన్వీనర్ డి.లాలు , సోషల్ మీడియా కన్వీనర్ డి శ్రీనివాసా చారి, సాంస్కృతిక కమిటీ కన్వీనర్ బి ఆనంద్, మండల బాధ్యులు ఎస్. సైదా, బండ్ల రమేష్, ఏలే సీనయ్య, డి.బాలాజీ, ఉదయ భాస్కర్, జమాలుద్దీన్ ,ఆంజనేయులు, జి నర్సయ్య, ఎస్ అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

వేలాది విద్యార్థుల చేతులతో రాయబడుతున్న బాలాజీనగర్ గ్రామచరిత్ర

- తెలంగాణ సాహిత్య అకాడమీ చైర్మెన్ జూలూరు గౌరీశంకర్

నవతెలంగాణ -కోదాదరూరల్

వేలాది మంది పూర్వవిద్యార్థులు, ప్రస్తుత విద్యార్థుల చేత బాలాజీనగర్ గ్రామచరిత్ర లిఖించబడుతుందని తెలంగాణ సాహిత్య అకాడమీ చైర్మన్ జూలూరు గౌరీశంకర్ అన్నారు. గురువారం పట్టణ పరిధిలోని కేఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో "మనఊరు-మనచరిత్ర" పై జరిగిన అవగాహనా కార్యక్రమంలో జూలూరు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. . 1964లో ప్రారంభించబడిన కేఆర్ఆర్ కాలేజి తూర్పు నల్లగొండ జిల్లాకు విద్యాకేంద్రంగా భాసిల్లిందని ఆయన గుర్తు చేశారు. ఆ గ్రామచరిత్రను, ఆ గ్రామంతో తమకు ఉన్న అనుబంధాన్ని బాలాజీ నగర్ గ్రామచరిత్ర రాస్తున్న విద్యార్థులకు తెలియజేసి రచనలకు సహకరిస్తామని గ్రామస్తులు, పూర్వ విద్యార్థులు ముందుకువస్తున్నారని తెలిపారు. అవిభక్త ఆంధ్రప్రదేశ్ లో అత్యధికమంది గిరిజనులు చదువుకున్న గ్రామంగా బాలాజీనగర్ చరిత్రకెక్కిందన్నారు. బాలాజీనగర్ ఊరు పుట్టుక, ఊరిలోని ఆర్థిక సాంస్కృతిక సంబంధాలను ఈ తరం విద్యార్థులు చరిత్రగా లిఖించ బోతున్నారన్నారు. బాలాజీనగర్ కు వన్నె తెస్తూ కేఆర్ఆర్ కాలేజీ నిర్వహించిన పాత్ర కళాశాల యాజమాన్యం కృషిని, ప్రముఖ వ్యక్తుల పాత్రను చరిత్రగా రాయబోతున్నారన్నారు. గత ఆరుదశాబ్దాలుగా ఆ కళాశాలను తీర్చిదిద్దిన ప్రిన్సిపాళ్ళు, అధ్యాపకుల పాత్ర, వేలాది మంది విద్యార్థుల విజయగాథలు నమోదు చేయబోతున్నారని చెప్పారు. ఈ కళాశాల మైదానంలో చైతన్యవంతమైన ఎన్నో విద్యార్థి సంఘాలు, వాటి చైతన్యం అవి ప్రజాస్వామ్యానికి అందించిన శిక్షణగా ఎలా మారాయో చరిత్రలో పేర్కొనబోతున్నారని తెలియజేశారు. బాలాజీ నగర్ గ్రామచరిత్ర రచనలో కళాశాల ప్రిన్సిపాల్ నలభై మంది అధ్యాపకులు విద్యార్థులు పాలుపంచుకుంటామని



ముందుకు రావడం అభినందనీయమని పేర్కొన్నారు. బాలాజీ నగర్ లోని కేఆర్ఆర్ కాలేజీ చరిత్ర రాష్ట్రంలోని అన్ని కళాశాలల చరిత్రకు, ప్రఖ్యాతి వహించిన విద్యాసంస్థల చరిత్రకు ఒక టార్చిలైటుగా మిగులుతుందని అన్నారు. ఈ అవగాహనా సభకు అధ్యక్షత వహించిన కాలేజీ ప్రిన్సిపాల్ ఎం.నాగు మాట్లాడుతూ'మన ఊరు మన చరిత్ర' ప్రాజెక్ట్ త్వరలోనే పూర్తి చేస్తామని, కళాశాల అభివృద్ధికోసం, విద్యార్థుల అభివృద్ధి కోసం కృషి చేస్తామని చెప్పారు. సీనియర్ పాత్రికేయుడు హరి కృష్ణ మాట్లాడుతూ స్థానిక చరిత్ర ప్రాముఖ్యం గురించి చెప్పారు. ఎన్నో ఉద్యమాలకు ఈ కళాశాల కేంద్రంగా ఉండేదన్నారు.'మనఊరు మన చరిత్ర' సూర్యాపేట జిల్లా కోఆర్డినేటర్ డా.నందిగామ నిర్మల కుమారి మాట్లాడుతూ 'మన ఊరు మన చరిత్ర' అంటే మన మూలాలను మనం వెతుక్కోవడమేనని, చరిత్రను నమోదు చేయడం భావి తరాలకు ఎంతో అవసరం అని అన్నారు. అధ్యాపకుడు వేముల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ 'మనఊరు మనచరిత్ర' అన్న కార్యక్రమం నూతన చరిత్రకు తలుపులు తెరుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఏవో మాధవి, ఐక్యూ ఏసీ కోఆర్డినేటర్ డా నోముల వెంకటేశ్వర్లు, అధ్యాపకులు సత్యవాణి, శ్రీదేవి, సైదులు, జీ ఎల్ ఎన్ రెడ్డి, నరసింహ,రాజు.సుమలత,నాన్ టీచింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీ కిష్ట వాటర్ యాజమాన్యం దాతృత్వం మరువలేనిది

డీఎస్పీ వెంకటేశ్వర రెడ్డి



నవతెలంగాణ -కోదాదరూరల్

వేసవిలో ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే ప్రజల దాహార్తిని తీర్చేందుకు శ్రీ కిష్ట వాటర్ యాజమాన్యం అందించిన సహకారం అభినందనీయమని డీఎస్పి వెంకటేశ్వర రెడ్డి, మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డిలు అన్నారు. గురువారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో, పట్టణ పోలీస్ స్టేషన్ లో,రూరల్ పోలీస్ స్టేషన్ లో 50వేల రూపాయల విలువచేసే మినీ ఫ్రిజ్ లను శ్రీ కిష్ట వాటర్ యాజమాన్యం డీఎస్పీ వెంకటేశ్వర్ రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యాపార దృక్పథంతో కాకుండా వేసవిలో ప్రజల సౌకర్యార్థం త్రాగునీరు అందించేందుకు దాతలు ముందుకు రావడం సంతోషకరం అన్నారు. కోదాడలో మొట్టమొదటిసారిగా ఐ ఎస్ ఐ తో కూడిన నాణ్యత ప్రమాణాలతో పట్టణ ప్రజలకు స్వచ్ఛమైన. తాగునీరు అందిస్తున్న శ్రీ కిష్ట వాటర్ చైర్మన్ యలమర్తి బ్రహ్మారెడ్డి వారి యాజమాన్యాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో పట్టణ సిఐ ఆంజనేయులు, రూరల్ సీఐ నాగదుర్గ ప్రసాద్, ఎస్ఐ లు రామాంజనేయులు, సాయి ప్రశాంత్, సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ యలమర్తి వంశీకృష్ణారెడ్డి, డైరెక్టర్లు ఓరుగంటి సతీష్ కుమార్, షేక్ బాబు షరీఫ్, సేల్స్ జనరల్ మేనేజర్. పాకనాటి శ్రీనివాస్ రెడ్డి, డి ఈ పిచ్చయ్య, మల్లేష్ కార్యాలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



కళాశాలలను సందర్శించిన జిల్లా ఇంటర్మీడియట్ అధికారి

నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి మండల కేంద్రంలో ఉన్నటువంటి ఇంటర్మీడియట్ కళాశాలలు శ్రీ రాఘవేంద్ర ఒకేషనల్ మరియు జనరల్ జూనియర్ కళాశాల, ఉషశ్రీ ఒకేషనల్ కళాశాల, తిరుమల సహకార జూనియర్ కళాశాల , మోడల్ కళాశాలలను గురువారం జిల్లా ఇంటర్మీడియట్ అధికారి జానపాటి కృష్ణయ్య , ప్రవీణ్ కుమార్ లు సందర్శించి కళాశాలలో రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్లు తీగుళ్ల శ్రీనివాస్, పాల బిందెల శ్రీనివాస్, హయగ్రీవమూర్తి, శ్రీ రాఘవేంద్ర కళాశాల ప్రిన్సిపాల్ నెల్లుట్ల రాజు, వైస్ ప్రిన్సిపల్ సంగపాక ప్రభాకర్, అదేవిధంగా మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ వేముల బాలరాజు అధ్యాపకులు చిలుకూరి వేమన తదితరులు పాల్గొన్నారు.

నేటి నుండి జేపీఎస్ నిరవధిక సమ్మె

నవతెలంగాణ- సూర్యాపేట కలెక్టరేట్

జూనియర్ పంచాయతీ కార్యదర్శులకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన 4సంవత్సరాలు గడువు పూర్తి అయినప్పటికీ జేపీఎస్ లను రెగ్యులరైజేషన్ సంబంధించిన ఎలాంటి ఆర్డర్స్ రానందున తెలంగాణ పంచాయతీ సెక్రెటరీస్ ఫెడరేషన్ పిలుపు మేరకు ఈ నెల 28నుండి నిరవధిక సమ్మె నిర్వహించనున్నట్లు టీపీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు విజయ్ తెలిపారు. గురువారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో టీపీఎస్ ఎఫ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జేపీఎస్ లు జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావు కు సమ్మె నోటీసులు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూనియర్ పంచాయతీ కార్యదర్శి లను వెంటనే జీవో విడుదల చేయాలని, గడిచిన నాలుగు సంవత్సరాల ప్రొహిబిషన్ కాలాన్ని సర్వీస్ కాలంగా గుర్తించాలని కోరారు. ఈ కార్యాక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు,కోశాధికారి అశోక్ కుమార్ స్వామి, రజిని, భక్కయ్య, సతీష్, సౌరిక, నరసింహ, సౌందు, నారాయణ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

సామాజిక విధుల్లో లింగ వివక్ష చూపొద్దు

నవతెలంగాణ - నూతనకల్

సామాజిక విధుల్లో బాలికల పట్ల లింగ వివక్ష చూపుతూ వారిని వంటింటికే పరిమితం చేయకూడదని ఎంబి ఫౌండేషన్ మండల బాధ్యులు చిప్పలపల్లి రవి అన్నారు బుధవారం మండల పరిధిలోని బక్కహోంల తండాలో ఐసిడిఎస్ ఎంవీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కిశోర బాలికల కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. .సమాజంలో పాతుకుపోయిన ఆర్థిక సామాజిక సాంఘిక పరమైన కట్టుబాట్లను కూకటి వేళ్ళతో పెగకిలించాలన్నారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు గుగులోతు లీల, గుగులోతు భారతి, కిషోర్ బాలికల ప్రతినిధులు గుగులోతు ప్రమీల సరస్వతి చంద్రావతి లావణ్య రోజా,లిఖిత, రక్షిత లలిత,మూడ్ శిరీష జ్యోతిక తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ న్యాయ సలహా కేంద్రం ప్రారంభం

నవతెలంగాణ-పెన్ పహాడ్

మండల కేంద్రంలోని రైతు వేదికలో జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో జిల్లాలో మొదటి వ్యవసాయ న్యాయ సలహా కేంద్రాన్ని జిల్లా జడ్జి గౌతంప్రసాద్ గురువారం ప్రారంభించారు. అనంతరం నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఆయన మాట్లాడుతూ భూసమస్యలు, విత్తనం నాటినప్పటి నుండి పంట కోసే వరకు వచ్చే ప్రతి సమస్య పరిష్కారం కొరకు పారా లీగల్ వాలంటీర్ల ద్వారా సలహా కేంద్రంలో ఉచితంగా న్యాయ



సూచనలు ఇవ్వబడుతాయని తెలిపారు. వ్యవసాయ న్యాయ సలహా కేంద్రాన్ని రైతులు అందరూ వినియోగించుకోవాలని కోరారు. ఇక్కడ పరిష్కారం కానీ విషయాల కొరకు జిల్లా న్యాయ సేవా సంస్థను సంప్రదించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్జి శ్రీవాణి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు అశోక్, ప్రధాన కార్యదర్శి నర్సయ్య యాదవ్, చీఫ్ డిఫెన్స్ కౌన్సిల్ సత్యనారాయణ పిల్లే, డిఎఓ రామారావు నాయక్, తహసిల్దార్ శేషగిరిరావు, ఎస్ఐ శ్రీకాంత్ గౌడ్, ఏఓ కృష్ణ సందీప్, ఏఈఓ సంధ్య, లీగల్ వాలంటీర్లు రామచంద్రారెడ్డి, సోమన్న, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా శ్రీకాంత్

నవతెలంగాణ -నేరేడుచర్ల

. పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా పట్టణానికి చెందిన కాంగ్రెస్ యువ నాయకుడు ఇంజమూరి శ్రీకాంత్ నియమితులైనట్లు జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బైరు శైలేందర్, నేరేడుచర్ల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల సందీప్ రెడ్డి, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కుక్కడపు మహేష్ సంబంధిత నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఇంజమూరి శ్రీకాంత్ మాట్లాడుతూ పట్టణ అధ్యక్షుడు నూకల సందీప్ రెడ్డి ప్రోత్సాహంతో బాధ్యతాయుతమైన యూత్ కాంగ్రెస్ పదవిని కట్టబెట్టడం చాలా సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, జిల్లా నాయకులు తాళ్ల రామకృష్ణారెడ్డి,పిఎసిఎస్ డైరెక్టర్ చిన్న రామకృష్ణారెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ జంగిలి వెంకటేశ్వర్లు,రాయినిగూడెం ఎంపిటిసి సందీప్,గరిడేపల్లి యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ బచ్చలకూరి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నాణ్యతతో పనులు పూర్తి చేయాలి

నవతెలంగాణ -కోదాదరూరల్

నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పనులను పూర్తి చేయాలి అని మున్సిపల్ చైర్పర్సన్ వనపర్తి శిరీష లక్ష్మీనారాయణ అన్నారు. గురువారం పురపాలక సంఘం పరిధిలోని తమ్మర 2వ వార్డ్ లో జరుగుతున్న సీసీ రోడ్ నిర్మాణ పనులను పరిశీలించి మాట్లాడారు . మున్సిపాలిటీ పరిధిలోని తమ్మర 2వ వార్డ్ లో నిర్మాణంలో ఉన్న సీసీ రోడ్ పనులు త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలి అని అన్నారు. అలాగే సంబంధిత కాంట్రాక్టర్ కు నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ, త్వరితగతిన పనులు పూర్తి చేయాలనీ ఆదేశించారు...ఈ కార్యక్రమం లో ఏఈ అంజలి , వర్క్ ఇన్స్పెక్టర్ రమేష్ , దొంగరి బాబు , బూర చందు , సుల్తాను బ్రహ్మాం , సుల్తాను కనకయ్య , సిద్దెల వెంకట రమణ , పపమ్మ , ఉపెందర్ , రోశయ్య , వార్డ్ ప్రజలు పాల్గొన్నారు.



మహా కృషివలుడు భగీరథుడు

కలెక్టర్ ఎస్. వెంకట్రావు

నవ తెలంగాణ -సూర్యాపేట కలెక్టరేట్

భగీరదుడు పరోపకారానికి,దీక్షకు పెట్టింది పేరు అని "వైశాఖ శుద్ధ రోజు పురస్కరించుకొని భగీరదుని జయంతి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు కలెక్టర్ ఎస్. వెంకట్రావు అన్నారు.గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేడుకల్లో అదనపు కలెక్టర్లు పాటిల్ హేమంత కేశవ్, యస్. మోహన్ రావు లతో కలసి ఆయన చిత్ర పటానికి పులా మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భగీరథుడు మహా జ్ఞాని, పరోపకారానికి పెట్టింది పేరు, దీక్షకు, సహనానికి ప్రతిరూపమన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ అధికారి అనసూర్య, సంఘ నాయకులు, టి ఎన్ జీ ఓ ఎస్ జిల్లా కార్యదర్శి దున్న శ్యామ్, జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆటంకాలు లేకుండా దిగుబడులు నిర్వహించాలి

కలెక్టర్ ఎస్. వెంకట్రావు

మిల్లుల వద్ద ధాన్యాన్ని ఆటంకాలు లేకుండా దిగుబడులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ యస్. వెంకట్రావు సూచించారు.గురువారం సూర్యాపేట లోని రవికృష్ణ రైస్ ఇండస్ట్రీస్ ను కలెక్టర్ యస్. వెంకట్రావు ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల నుండి ధాన్యం రవాణ అనంతరం మిల్లుల వద్ద ధాన్యం దిగుమతులు కోంత ఆలస్యంగా జరుగుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని తెలిపారు.మిల్లుల యజమానులు హమాలీల సంఖ్య పెంచాలని ధాన్యం దిగుమతులు త్వరగా చేపట్టాలని ఆదేశించారు.. రవి కృష్ణ రైస్ ఇండస్ట్రీస్ వద్ద దిగుమతులను, దిగుమతుల కొరకు ఆగి ఉన్న లారీలను వాటి వివరాలను, దిగుమతి కాకపోవడానికి గల కారణాలను, సంబంధిత అధికారుల పరివేక్షణ లోపాలను పరిశీలించిన కలెక్టర్ సంబంధిత తాసిల్దార్, డిటిసిఎస్, ఏయస్ఓలకు మేమో జారీ చేయవలసిందిగా అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎస్ మోహన్ రావు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఇన్చార్జి డిఎస్ఓ పుల్లయ్య సిబ్బంది పాల్గొన్నారు.

సీసీ రోడ్ల పరిశీలన

నవతెలంగాణ-తిరుమలగిరి

మున్సిపాలిటీ పరిధిలోని మొదటి వార్డ్ నెల్లిబండ తండ లో త్వరలో జరగనున్న దుర్గమ్మ పండుగ సందర్భంగా సీసీ రోడ్డు పరిశీలన ,గుడి పెయింటింగ్ పనులను పరిశీలిస్తున్న తిరుమలగిరి మున్సిపాలిటీ వైస్ చైర్మన్ సంకేపల్లి రఘునందన్ రెడ్డి. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ దండు శ్రీనివాస్ , సంకేపల్లి నరోత్తం రెడ్డి, సందీప్ నేత, దేశానాయక్, హరిచంద్ర నాయక్, శంకర్ నాయక్, లాలు నాయక్, భాస్కర్ నాయక్ మరియు తండా పెద్దలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

కంటి వెలుగు కార్యక్రమం ప్రారంభం

నవతెలంగాణ -అర్వపల్లి

మండల కేంద్రంలోని ఉయ్యాలవాడ గ్రామం లో రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని గురువారం ఎంపీపీ మన్నే రేణుక లక్ష్మీ నర్సయ్య యాదవ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సాగర్ల బుచ్చయ్య ఉప సర్పంచ్ శనగరపు సుశీల టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు, పిట్టల నర్సయ్య , రైతు కోఆర్డినేటర్ గుండె ఈశ్వర్.డాక్టర్ మణిరత్నం, సి హెచ్ ఓ చరణ్ నాయక్, లు నాగరాణి , ఆశా వర్కర్స్ నాగమణి. బోడ సైదులు. తెలుసురు సోమయ్య కార్యకర్తలు,గ్రామస్తులు పాల్గొన్నారు

ధాన్యం కొనుగోలులో జాప్యం చేయద్దు

నవతెలంగాణ-పెన్ పహాడ్

ధాన్యం కొనుగోలు జాప్యం చేయద్దని ఎంపీపీ నెమ్మాది బిక్షం అన్నారు. మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి ఆదేశాల మేరకు మండలంలోని భక్తాలపురం ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులతో ధాన్యం కొనుగోలు సమస్యలు, ఉన్న ఇబ్బందులను తెలుసుకున్నారు. వీలైనంత తొందరగా ధాన్యం కొనుగోలు చేసే విధంగా చర్యలు చేపడతామని అన్నారు.ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి - తహసిల్దార్ శేషగిరిరావుధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని తహసిల్దార్ శేషగిరిరావు అన్నారు. ఏపిఎం అజయ్ కుమార్ తో కలిసి మండలంలోని సింగారెడ్డిపాలెం, మహ్మదాపురం, భక్తాలపురం గ్రామాల్లో సేర్ప్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కొనుగోలు కేంద్రాలను పరిశీలించి ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని నిర్వాహకులకు సూచించారు. రైతులు ధాన్యంలో తాలు, తేమ లేకుండా చూసుకోవాలని కాంటాలు తొందరగా పూర్తయ్యేందుకు సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నల్లపు రామ్మూర్తి, జుట్టుకొండ గణేష్, నీలాల సతీష్, నాగయ్య, ఊర్మిళ, నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.



ఎన్నికలపై అవగాహన సమావేశం

నవ తెలంగాణ -హుజూర్ నగర్

పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో వెంక రెడ్డి అధ్యక్షతన గురువారం వివిధ రాజకీయపక్షాల నాయకులతో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ప్రతివారం రాజకీయ పార్టీలతో సమావేశం నిర్వహించి రాబోయే ఎన్నికల్లో జరుగుతున్న మార్పులను చేర్పులను వివరించి వారికి అవగాహన పెంచుతామన్నారు ఎన్నికల జాబితాను సరిచూసుకోవాలన్నారు అన్ని రాజకీయ పక్షాల వారు అందరూ బూతు లెవల్ ఏజెంట్లను నియమించుకోవాలని తెలియజేశారు ఏమైనా సందేహాలు ఉన్నట్లయితే నివృత్తి చేసుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో హుజూర్ నగర్ తహసిల్దార్ జయశ్రీ డిటి కమలాకర్ వివిధ రాజకీయ పార్టీల నాయకులు కస్తాల శ్రావణ్ కుమార్ గోపి మహేష్ బాలకృష్ణ సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బోధన బోయిన హుస్సేన్ సిపిఐ పార్టీ నాయకులు ఎల్లావుల రాములు జనసేన నాయకులు హసన్మీయా సైదులు పాల్గొన్నారు.

మేడే పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ -ఆలేరురూరల్



కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి చేతుల మీదుగా బీఆర్‌టీయూ పెయింటర్స్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పంగ కిషన్ మేడే వాల్ పోస్టర్ వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి వారి చేతుల మీదుగా పోస్టర్ ఆవిష్కరించారు .ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు వేముల మారయ్య ,కోశాధికారి ఆకునూరు నర్సింగ్, నాయకులు బాబురావు, మహేందర్, నర్సింగరావు, నగేష్ ,నరసింహ, శ్రీను, స్వామి తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న మండల దీక్ష

నవతెలంగాణ -రాజాపేట

:రాజపేట మండలం లోని రఘునాథపురం గ్రామాన్ని మండలం ఏర్పాటు ప్రభుత్వం వెంటనే గెజిట్ను విడుదల చేయాలని కోరుతూ చేస్తున్న రిలే నిరాహార దీక్ష గురువారం నాటికి 261 వ రోజుకు చేరింది. ఈ దీక్షకి బల్లనరహరి, గంగశివ ,కటకంప్రశాంత్, బల్లమహేష్, బండరీరాజు, శ్యామలభాస్కర్ , కలకుంట్లకొమురయ్య ,రసమల్లశ్రీశైలం, గట్టుసుదర్శన్ ,గోళికిరణ్ ,కటకంనగేష్, కటకంగణేష్ ,తుంగబలరాజు, కటకంశివ, గణపురంనర్సింహులు ,బీర్రువెంకటేశం మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ శ్రవణ్ ఎంపిటిసి బుడియా రేణుక పెంటయ్య గౌడ్ ,ఉప సర్పంచ్ పల్లె ప్రవీణ్ ,నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రాణాలు పోతే గాని స్పందించరా..!

- కల్వర్టు నిర్మాణం ఎప్పుడు
- పట్టించుకోని ఆర్ అండ్ బి అధికారులు
- గుంతలో పడి కాళ్లు విరిగాయి
- ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకొని ప్రయాణం

నవతెలంగాణ-ఆలేరురూరల్

ఆలేరు మండలంలోని శారాజీపేట గ్రామ సమీపంలో ఉన్న 250 ఎకరాల పెచెర్వు గత ఆరు నెలల కిందట అలుగు పోసి రోడ్డుకు రెండు వైపులా సుమారు 20 ఫీట్లు లోతు గల గుంతలు పడ్డాయి. ఆలేరు నుండి మోత్కూర్ కు వెళ్లే జాతీయ రహదారి ,ఈ అలుగుండా పోవాల్సి ఉంది. ప్రతి సంవత్సరమూ అలుగు ఎక్కువగా ప్రవహిస్తుండడంతో తారు రోడ్డు మొత్తం పగిలి రోడ్డు రెండు ప్రక్కల మట్టి కొట్టుకుపోయి బొంద లాగా తయారైంది. నిత్యం ఈ రోడ్డు వెంబడి కొన్ని వేల వాహనాలు ప్రయాణం చేస్తూ ఉంటాయి. రోజు నడిచే వాహనాలు అక్కడ గుంత ఉంటదని భావించి మెల్లగా ప్రయాణం చేస్తూ ఉంటారు. కొత్తవారు అయితే వాహనం స్పీడుగా వెళ్తూ రాత్రి సమయంలో కనబడక ఆ గుంతలో పడి కాళ్లు చేతులు విరిగి ఆస్పత్రి పాలయ్యారు. నెల కిందట ఒక ఆటో ఒక మహేంద్ర అశోక లేలాండ్ వాహనాలు ఢీకొట్టుకుని ఒకరు అక్కడికక్కడే ప్రాణాలు వదిలారు. ఐదుగురికి తీవ్ర గాయాలు అయ్యాయి ఊరి దగ్గర ఉండే రోడ్డు ప్రమాదకరంగా ఉండడంతో కాలినడకన వెళ్లే ప్రయాణికులకు కూడా చాలా ఇబ్బంది కలుగుతుంది. గత సంవత్సరం కూడా వర్షాకాలం అధికంగా పడటంతో రోడ్డు పక్క పోటీ కోతలు కోసి పోవడానికి ఇబ్బందిగా ఉంటే గ్రామస్తులు అధికారులకు విన్నవించుకోగా అప్పటి మందం మట్టి పోసి చేతులు దులుపుకున్నారు. మళ్లీ ఇప్పుడు అదే సమస్య ఉండడంతో ప్రజాప్రతినిధులు ఆర్‌అండ్‌బి అధికారులకు ఫోన్ చేసిన పట్టించుకోవడం లేదు. చుట్టుప్రక్కల గ్రామాలకు వెళ్లే ప్రయాణికులు గ్రామంలో ఉండే ప్రజాప్రతినిధులను నిలదీసి అడగడంతో ఎంత గానం మట్టి పోయాలి.గ్రామం నుండి డబ్బులు తీసి అధికారులు పట్టించుకోవడం లేదని చెబుతున్నారు. అధికారులను గట్టిగా అడిగినట్లయితే కనీసం మాట్లాడకపోవడం కాదు ఫోన్ కూడా ఎత్తడం లేదు .తక్షణమే అధికారులు ఈ అలుగు వెంబడి కల్వర్టు నిర్మించి ప్రయాణికుల కష్టాలు తీర్చాలని ప్రజా సంఘాలు కోరుతున్నాయి.

ప్రయాణం చేయాలంటే భయంగా ఉంది
బత్తుల నరేందర్ రెడ్డి ఎంపీటీసీ



రాత్రి వేళలో ఈ దారి గుండా ప్రయాణం చేయాలంటే భయంగా ఉంది రోజు ఈ రోడ్డు వెంబడి బాయ్ దగ్గరికి వెళు _న్నాను కొంచెం చీకటి అయిందంటే ఎదురుంగా వచ్చే వాహనాలు కనబడక ఉక్కిరి బిక్కిరి అవుతున్నాను రోడ్డు ఒక సైడు దిగుదాం అనుకుంటే రెండు దిక్కుల 20 ఫీట్ల లోతు తో గుంతలు పడి బొంద లాగా ఉంది.

బస్తాలతో బాధ్యత తీర్చారు
కంతి మహేందర్ ఉప సర్పంచ్



వర్షాకాలం సమయంలో రోడ్డు మధ్య నుండి బస్తా లో మట్టి నింపి ఒక సైన్ నుండి పోవాలని సూచించారు రాత్రి సమయంలో అయితే బస్తాలు కనపడక వాటిని తగిలి కిందపడి చాలామంది ప్రయాణికులకు దెబ్బలు తగిలాయి రోజుకు నాలుగు ఐదు సార్లు ఈ దారి గుండా వెళ్తున్నాను కొత్తవారు ప్రయాణం చేయాలంటే ఇక్కడ తప్పకుండా కిందపడి దెబ్బలు తగిలించుకుంటున్నారు.

అధికారులు స్పందించడం లేదు
రచ్చ రామ నరసయ్య బీఆర్ఎస్ మండల సెక్రెటరీ జనరల్



రోడ్డుకు రెండు వైపులా నీటి తడ కోతలు కోసి 20 ఫీట్ల లోతు గుంతలు అయ్యాయి .అధికారులకు ఈ సమస్యపై సమాచారం ఇద్దామనుకుంటే వారు ఫోన్ ఎత్తడం లేదు. కొన్నిసార్లు ఆఫీస్ దగ్గరికి వెళ్లిన ఉండడం లేదు. వెంటనే ఆర్ అండ్ బి అధికారులు స్పందించి కల్వర్టు నిర్మాణం చేపట్టాలి.

ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ

నవతెలంగాణ-భూధాన్‌పోచంపల్లి



మండల వ్యాప్తంగా గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించి ధాన్యం కొనుగోలు చేయాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ అన్నారు. గురువారం ఆ పార్టీ మండల కమిటీ సమావేశం కనుముక్కల గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన.మాట్లాడుతూ రైతులు ఆరు కాలం కష్టపడి పండించిన వరి ధాన్యాన్ని కోసి మార్కెట్ యార్డులలో పోసి రోజులు గడుస్తున్నా ఆయా గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించకపోవడం కొనుగోలు చేయడం లేదని వర్షాలు వస్తుండడంతో మార్కెట్లో పోసిన ధాన్యం తడిసి పోతుందని ధాన్యం తడవడం వల్ల కొనుగోలు చేసే సందర్భంలో రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు వెంటనే ధాన్యాన్ని కొనుగోలు వేగవంతం చేయాన్నారు. గత పంట సమయంలో రైతులు కొనుగోలులో తీవ్రంగా నష్టపోయారని అలాంటి సంఘటనలు తిరిగి జరగకుండా చూడాలని అకాల వర్షాల వల్ల తడిసిన ధాన్యాన్ని ఏ గ్రేడ్ గా కొనుగోలు చేసి ధాన్యంలో ఇలాంటి కోతలు పెట్టకుండా ధాన్యాన్ని కొనుగోలు చేసిన వెంటనే రైతులకు ఎన్ని బస్తాలు ధాన్యం కొనుగోలు చేశారో దానికి సంబంధించిన రసీదులను వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి వర్గ సభ్యులు కోట రామచంద్ర రెడ్డి ప్రసాదం విష్ణు ,మంచాల మధు ,గూడూరు బుచ్చిరెడ్డి ,అందెల జ్యోతి ,మండల కమిటీ పట్టణ సభ్యులు నెల కంటి జంగయ్య దుబ్బాక జగన్, గంగాదేవి,సాయినాథ్ పాల్గొన్నారు .

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

నవతెలంగాణ- యాదగిరిగుట్ట



యాదగిరిగుట్ట పట్టణంలో గురువారం 12 మంది లబ్ధిదారులకు ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీతమహేందర్ రెడ్డి సహకారంతో కల్యాణ లక్ష్మి చెక్కులను మున్సిపల్ చైర్‌పర్సన్ ఎరుకల సుధాహేమెందర్ గౌడ్ పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మెన్ మెడబోయిన కాటం రాజ్ యాదవ్, పట్టణ అధ్యక్షుడు పెలిమెళ్ళి శ్రీదర్ గౌడ్, మిట్ట వేంకటేయ్య గౌడ్, కౌన్సిలర్స్ బూడిద సురేందర్, తాళ్లపల్లి నాగరాజు, ఆవుల సాయి యాదవ్, సీసా కృష్ణ గౌడ్, బబ్బురి శ్రీదర్, గుండ్లపల్లి భారత్ గౌడ్, బిట్టు హరీష్, కళ్లెం స్వాతి, గడ్డం చెంద్రం గౌడ్, గుండ్లపల్లి లింగం గౌడ్, బండ రామస్వామి, గడ్డమీద రాజాలు, బుడిగే సత్తాయ్యా, అలేటి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగు దేశానికే ఆదర్శం

నతెలంగాణ-ఆలేరురూరల్



రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమం దేశానికే ఆదర్శమని సర్పంచ్ పామిశెట్టి మేరీ సింహరాయలు అన్నారు. గురువారం మండలంలోని సికిందర్ నగర్ గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించి ఈ సందర్భంగా మాట్లాడుతూ 18 ఏండ్లు దాటిన ప్రతి ఒక్కరూ కంటి పరీక్షలు చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పసల బాలస్వామి, పంచాయతీ కార్యదర్శి సోఫియా, వార్డు సభ్యులు, వైద్యాధికారులు. ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

భువనగిరిలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

నవతెలంగాణ-భువనగిరిరూరల్



మండలంలోని తుక్కాపూర్ గ్రామంలో జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, వడపర్తి లో మాజీ ఎమ్మెల్సీ కృష్ణారెడ్డి, బస్వాపురం, తిమ్మాపురం గ్రామాలలో భువనగిరి ఎంపీపీ నారాల నిర్మల వెంకటస్వామి యాదవ్ , జడ్పిటిసి సుబ్బురు బీరు మల్లయ్య లు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు.మార్కెట్ కమిటీ చైర్మెన్ ఎడ్ల రాజేందర్ రెడ్డి, పరమేశ్వర్ రెడ్డి, రైతు సమన్వయ సమితి మండల కమిటీ కన్వీనర్ కంచి మల్లయ్య, సర్పంచ్ కృష్ణారెడ్డి, నోముల పద్మ మహేందర్ రెడ్డి, కస్తూరి మంజుల శ్రీశైలం, పిన్నం లతా రాజు, ఎంపీటీసీ రసాల మల్లేష్ యాదవ్, శారద ఆంజనేయులు యాదవ్, మాజీ సింగిల్ విండో చైర్మన్ ఎడ్ల సత్తిరెడ్డి, బీఆర్ఎస్ మండల ధ్యక్షులు జనగాం పాండు, జనగా మహేష్ , రాసాల శేఖర్ యాదవ్, బొబ్బిలి జగత్, ఉప సర్పంచ్లు ముంత సతీష్, మచ్చ కరుణ తిరుపతి, దర్శన్ రెడ్డి, బొబ్బిలి మన్నెమ్మ, ఐకెపి ఎపిఎం గంట లింగయ్య యాదవ్‌పాల్గొన్నారు.

క్రమశిక్షణకు చిరునామా ఎస్ఆర్‌కేవీ విద్యాలయం

- ఆలేరు సివిల్ కోర్టు జడ్జి సుమలత

నవతెలంగాణ -ఆలేరుటౌన్



క్రమశిక్షణకు చిరునామా ఎస్ ఆర్‌కేవీ, శ్రీ రామకృష్ణ విద్యాలయమని ఆలేరు సివిల్ కోర్టు జడ్జి సుమలత అన్నారు. గురువారం ఆలేరు పట్టణ కేంద్రంలోని ఎస్ ఆర్ కె వి శ్రీ రామకృష్ణ విద్యాలయం విద్యార్థులకు ప్రోగ్రెస్ రిపోర్ట్ పంపిణీ, పేరెంట్స్ మీటింగ్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సుమలత మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఉత్తమ ఫలితాలు సాధిస్తూ, విద్యార్థులను భావిభారత పౌరులుగా తీర్చిదిద్దడంలో విద్యాలయం ముందు వరుసలో ఉందని అన్నారు. రాబోయే విద్యా సంవత్సరం డిజిటల్ క్లాసెస్ ను ప్రారంభించడం అభినందనీయమని పేర్కొన్నారు. ప్రిన్సిపాల్ బండి రాజుల శంకర్ మొదటి, ద్వితీయ ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు బహుమతులు అందజేసి, ప్రోగ్రెస్ రిపోర్ట్ అందజేశారు. వచ్చే సంవత్సరం డిజిటల్ క్లాసులు ప్రారంభిస్తామని బండి రాజుల విద్యార్థుల తల్లిదండ్రులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ భాగ్యలక్ష్మి, ఉపాధ్యాయులు జూకంటి సిద్ధులు, పంగ బిక్షపతి, జయ, పరమేశ్వరి, వాణి, ప్రసన్న లక్ష్మి,, సందేలా శంకర్, భీమయ్య,భవాని తదితరులు పాల్గొన్నారు.

గిరీశంకు డాక్టరేట్ ప్రదానం

నవతెలంగాణ-తుర్కపల్లి



మండలంలోని తిరుమలపురం గ్రామానికి చెందిన తెల్జిరి గిరీశం (సతీష్ యాదవ్) కు ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగులో డాక్టరేట్ ను ప్రకటించింది. విశ్రాంత ఆచార్యులు డాక్టర్ ఎస్. ఆర్. వెంకటేశం పర్యవేక్షణలో తప్పట గుళ్ళు యాదవ సాహిత్యం- సమగ్ర పరిశీలన అనే అంశంపై పరిశోధన చేసి డాక్టరేట్ ను అందుకున్నారు. ఆయన్ను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగు శాఖ అధ్యక్షులు ప్రొఫెసర్ కాశీం, పూర్వ అధ్యక్షులు ప్రొఫెసర్ సూర్య ధనుంజయ్, పాఠ్య ప్రణాళిక సంఘం అధ్యక్షులు డాక్టర్ సాగి కమలాకరశర్మ, ఆచార్య వారి జా రాణి, ఆచార్య ఏలే విజయలక్ష్మి, డాక్టర్ ఎస్ రఘు కు గిరీశం కృతజ్ఞతలు తెలిపారు. డాక్టరేట్ పొందిన గిరీశం తిరుమలాపూర్ కు గర్వకారణమని వారు ప్రశంసించారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

నవతెలంగాణ -ఆలేరుటౌన్

పురపాలక సంఘంలో గురువారం బీఆర్ఎస్ ఆలేరు పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్ గౌడ్ అద్వర్యం లో, 5వ వార్డు క్రాంతి నగర్ లో బీర్రు అరుణకి సీఎం రిలీఫ్ ఫండ్ రూ.60వేల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమం లో మాజీ పట్టణ అధ్యక్షుడు మొరిగాడి వెంకటేష్ ,మాజీ సర్పంచ్ చింతకింది మురళి ,కౌన్సిలర్ రాయపురం నర్సింలు ,వార్డు అధ్యక్షుడు మెరుగు కృష్ణమూర్తి ,పట్టణ ఉపాధ్యక్షులు డా . చింతకింది వెంకటయ్య ,అంబటి చంద్రమౌళి ,కటకం లక్ష్మణ్ పాల్గొన్నారు.

ప్రధాని కుర్చీ తప్ప అన్ని కార్పొరేట్ మయమే





- జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజ్
- సీపీఐ(ఎం) రెండు రోజులపాటు రాజకీయ శిక్షణా తరగతులు

నవతెలంగాణ- ఆలేరుటౌన్

ప్రధాని కుర్చీ తప్ప, బీజేపీ ప్రభుత్వ పాలనలో దేశంలో అన్ని కార్పొరేట్ మయమే అయ్యాయని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు అన్నారు. ఆలేరు పట్టణంలో గురువారం పద్మావతి గార్డెన్ ఆవరణలో పట్టణ , మండల సాయి రాజకీయ శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మతతత్వ బీజేపీ పాలనలో దేశ సంపదను తనకు అనుకూలంగా ఉన్న కార్పొరేట్ శక్తులకు ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం కారు చౌకగా దారా దత్తం చేస్తుందన్నారు. అందులో భాగంగా ఎల్ఐసి, ఓడరేవులు , రైల్వేలు ,చమురు నిక్షేపాలు , బొగ్గు గనులు ఆదాని అంబానీ లకు అంటగట్టారన్నారు. గత తొమ్మిది సంవత్సరాల బీజేపీ పాలనలో తీసుకున్న ఆర్థిక నిర్ణయాల కారణంగా, దేశంలోని ప్రజల లో కొనుగోలు శక్తి క్షమించిందన్నారు. కార్పొరేట్లకు మాత్రం సంపదలు నాలుగింతలు రెట్టింపు అయ్యాయన్నారు.ప్రపంచ ఆకలి సూచీలో భారతదేశం 124 స్థానంలో ఉందన్నారు. గతంలో బీజేపీ పాలనకు పూర్వం 102 మంది సంపన్న వర్గాలు ఉండగా, ఇప్పుడు ఆ సంఖ్య 166 కు చేరిందన్నారు. టాక్స్ జీఎస్టీ పేదలకు 50 శాతం పన్నులు విధిస్తే సంపన్న వర్గాల కేవలం నాలుగు శాతం ఇస్తూ లక్షల కోట్లు రాయితీలు బీజేపీ ప్రభుత్వం కల్పించిందని వివరించారు. 32 లక్షల కోట్ల విలువైన ఎల్ఐసీ సంస్థ ఆదానికి అమ్మడం ద్వారా, పేదల సొమ్ము 10 లక్షల కోట్లు ఆవిరి అయిపోయిందని ఆరోపించారు. దీనికి నైతిక బాధ్యత నరేంద్ర మోడీ ప్రభుత్వం వహించాలని డిమాండ్ చేశారు. రెండవ సెషన్లో ఉపాధ్యాయులు ముల్కలపల్లి రాములు మాట్లాడుతూ కులం మతం మతోన్మాదంపై క్లాసులను బోధించారు. దోపిడిని పెంచి పోషించేందుకే కులాల మతాల మధ్య వైశాల్యాలు పెంచి పోషిస్తూ నరేంద్ర మోడీ ప్రభుత్వం పరిపాలన సాగిస్తున్నారు. ప్రధాని సామాజిక న్యాయాన్ని తుంగలో తొక్కుతున్నారన్నారు. రాజ్యాంగ హక్కులను కాలరాస్తున్నారని పేర్కొన్నారు. క్లాసుల ప్రిన్సిపాల్‌గా మండల కార్యదర్శి దుపటి వెంకటేశ్ వ్యవహరించారు. రాజకీయ శిక్షణ తరగతులకు ముందుగా ప్రారంభ సూచికంగా పార్టీ పతాకాన్ని మండల ఆ పార్టీ సీనియర్ నాయకులు సుదగాని సత్య రాజయ్య ఆవిష్కరించారు. ఈ రాజకీయ శిక్షణ తరగతులలో సీఐటీయూ మండల కన్వీనర్ మరిగాడి రమేష్, సిపిఐఎం సీనియర్ నాయకులు బొమ్మ కంటి లక్ష్మీనారాయణ, మొరిగాడి అజయ్, కాసుల నరేష్, వడ్డేమాన్ బాలరాజు, మిట్ట శంకరయ్య,మొరిగాడి ఆంజనేయులు,మొరిగాడి అశోక్,గొడుగు దాసు, వడ్డేమాన్ విప్లవ్, నల్ల మాస తులసయ్య,సంఘీ రాజు, మధ్యపోయిన ఉప్పలయ్య, మొరిగాడి కిష్టయ్య, మైలారం రమేష్,తాళ్లపల్లి గణేష్, ఎలుగల శివ, చెన్న రాజేష్, మిట్ట శంకరయ్య, కటకం సుదర్శన్, గ్యార అశోక్, కార మని,కే తవత్ లక్ష్మి, ఐలి అంజమ్మ, తోక పద్మ, బానోతు భద్రమ్మ , మాలోతు లలిత, బానోతు తిరుపతి,దండు నాగరాజు , ఎర్రరాజు, సాయిని కళ్యాణ్ , కాసగాళ్ల రంజిత్, మాలోతు రమేష్, చౌడబోయిన యాదగిరి, దండు ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

‘తడసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలి

నవతెలంగాణ-అడ్డగుడూర్



ప్రభుత్వం సకాలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించక పోవడంతో, అకాల వర్షాలతో మార్కెట్ల లో, ఐకేపీ కేంద్రాలలో, ధాన్యం తడిసి రైతులు ఇబ్బందులు పడుతున్నారని, తడసిన ధాన్యాన్ని కూడ గ్రేడ్ ఏగా పరిగణించి కొనుగోలు చెయ్యాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బుర్రు అనిల్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారంమండలంలోని ఐకేపీ కేంద్రం లోని తడసిన ధాన్యాన్ని, రైతులతో కలిసి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సకాలంలో ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించక పోవడంతో, దాదాపు ఈరవై రోజులుగా ధాన్యాన్ని మార్కెట్ల లో, ఐకేపీ కేంద్రాలలో ఆరబెట్టి కొనుగోళ్ల కోసం ఎదురు చూస్తున్నారన్నారు. అకాల వర్షాలతో ధాన్యం తడిసి రైతులు ఇబందులకు పడుతున్నారన్నారు. ధాన్యాన్ని కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మాజీ మండల కార్యదర్శి వల్లంభట్ల శ్రీనివాసరావు, బండి సోమయ్య,ఎల్లయ్య,రాములమ్మ,తదితరులు పాల్గొన్నారు.

లేబర్ కమిషనర్ ఆఫీస్ ముట్టడిని జయప్రదం చేయండి

నవతెలంగాణ -రామన్నపేట



హమాలీలకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేసి, సంక్షేమ పథకాలు అమలు చేయాలని కోరుతూ ఈనెల 29న హమాలి కార్మికుల సమస్యలపై చలో లేబర్ కమిషనరేట్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని హమాలీ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు బూడిద బిక్షం పిలుపునిచ్చారు. గురువారం మండలంలోని కక్కిరేణి, రంగమ్మ గూడెం ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో పనిచేస్తున్న హామాలి కార్మికులతో కలసి చలో హైదరాబాద్ కార్యక్రమ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా సుమారు 5 లక్షల మంది హామాలీలు వివిధ రంగాల్లో పనిచేస్తున్నారని వారికి ప్రమాద బీమా, ఆరోగ్య బీమా తో పాటు కనీస వేతనాలు, పిఎఫ్, ఈఎస్ఐ, పెన్షన్ వంటి చట్టబద్ధ హక్కులు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త వేముల సైదులు, హమాలీ కార్మికులు బేక్కంటి రమేష్, పూడూరి నరసింహ, నల్ల ముత్తయ్య, మహేష్, కొంపెల్లి నరసింహ, కన్నెబోయిన సత్యనారాయణ, శ్రీశైలం, బుర్ర సైదులు, వేముల లింగస్వామి, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

బియ్యం పంపిణీ

నవతెలంగాణ -ఆలేరుటౌన్

ఆలేరు పట్టణంలో ఇటీవల జంగాల కాలనీకి చెందిన కళ్లెం రామస్వామి అనారోగ్యంతో మృతిచెందగా గురువారం ఆలేరు పీఏసీఎస్ వైస్ చైర్మన్ చింతకింది చంద్రకళ, డాక్టర్ చింతకింది మురాహరి దంపతులు వారి కుటుంబాన్ని పరామర్శించారు. 50 కిలోలబియ్యాన్ని పంపిణీచేశారు. అధైర్య పడవద్దని అండగా ఉంటామని వారు భరోసా కల్పించారు.



మేడే వారోత్సవాలను ఘనంగా నిర్వహించాలి

- సీఐటీయూ జిల్లా కోశాధికారి దోనూరి నర్సిరెడ్డి

నవతెలంగాణ-సంస్థాన్ నారాయణపురం

మేడే ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని సీఐటీయూ జిల్లా కోశాధికారి దోనూరి నర్సిరెడ్డి పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలోని అమరవీరుల స్మారక భవనంలో ఆ సంఘ: మండల జనరల్ బాడీ సమావేశం కొంగరి మారయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే వారోత్సవాలను ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు . కేంద్ర ప్రభుత్వము 44 కార్మిక చట్టాలను నాలుగు కోడులుగా విభజించి కార్మికులకు ఎలాంటి చట్టబద్ధమైన హక్కులు లేకుండా చేసిందన్నారు.కార్మిక శ్రమను పెట్టుబడిదారులకు దోచిపెడుతుందన్నారు. మతాన్ని రాజకీయాల్లోకి తీసుకొచ్చి కార్మికుల మధ్య కుల మతాల పేరుతో ఐక్యతను దెబ్బతీసే విధంగా వ్యవహరిస్తుందన్నారు.1886లో కార్మిక వర్గం చికాగో నగరంలో పెట్టుబడిదారులపై పోరాడి అనేకమంది ప్రాణాలర్పించి ఎనిమిది గంటల పని విధానాన్ని సాధించారన్నారు. నేడు బిజెపి ప్రభుత్వము 12 గంటల పని విధానం ముందుకు తెచ్చి మహిళలను రాత్రి వేళలో పనిచేయించాలని ఎలాంటి రక్షణ చట్టాలు లేకుండా చేసిందన్నారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక చర్యలను ఎండగట్టాలని మేడే సందర్భంగా కార్మికులంతా ఐక్యంగా పాల్గొని పాలకులకు కనువిప్పు చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు పనికర్ల యాదయ్య,జెనగల నరసింహ, నందిపాటి అండాలు,పిట్ట గాలయ్య, నెల్లికంటి జంగయ్య,ఆంజనేయులు,క్రాంతి, ఎర్ర లక్ష్మయ్య,అంతటి లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.



ఆరోగ్యమే మహాభాగ్యం

నవతెలంగాణ -రామన్నపేట

హెల్త్ ఈజ్ వెల్త్ అంటారు ఆరోగ్యమే మహాభాగ్యం ఆరోగ్యాన్ని అందరూ కాపాడుకోవాలి అని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ఎల్ కమల సూచించారు. గురువారం మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉస్మానియా డాక్టర్స్ బృందంచే మెగా ఉచిత వైద్య శిబిరం హెల్త్ క్లబ్ కన్వీనర్ కే అనిత, హ్యూమన్ ఎంపవర్మెంట్ సెల్ కన్వీనర్ సుంకర రమాదేవి, ఎన్ఎస్ఎస్ యూనిట్ 1, 2 కోఆర్డినేటర్స్ యాదగిరి, మధు పర్యవేక్షణలో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ వైద్యులు విద్యార్థులకు ఆరోగ్యం పై అవగాహన కల్పించారు. ఈ శిబిరంలో ఐదుగురు వైద్య సిబ్బంది మొత్తం 154 విద్యార్థి, విద్యార్థినులకు టెస్ట్ లు చేసి, మందులను సూచించారు. ఉస్మానియా హాస్పిటల్ కు సంబంధించిన వైద్య నిపుణులు డాక్టర్ పాండు నాయక్, డాక్టర్ చిత్రలేఖ, డాక్టర్ పూజ, డాక్టర్ శ్రీనివాసన్, డాక్టర్ సనాతన్ లు పాల్గొన్నారు. విద్యా సంవత్సరం ఆరంభంలో జూన్ మాసంలో మరో వైద్య శిబిరం నిర్వహించినట్లు ప్రిన్సిపల్ ఈ సందర్భంగా తెలిపారు.

పంట నష్ట పరిహారం అందించాలి

నవతెలంగాణ -బొమ్మలరామారం



అకాల వర్షాలకు పంట నష్టపోయిన రైతులకు వెంటనే ప్రభుత్వం నష్ట పరిహారం అందజేయాలని మండల కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు దేశెట్టి చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. మండలంలోని మర్యాల, చౌదర్ పల్లి, నాగినేనిపల్లి, పలు గ్రామాలలో వర్షం వల్ల దెబ్బతిన్నమామిడి తోటలు, పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని అన్నారు. మండల కేంద్రంలోని విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. రైతుల మీద ప్రకృతి కన్నెర్ర చేసిందన్నారు. మార్చిలో వడగళ్ల వానలు పడి పంట నష్టపోయిన రోజు రైతాంగాన్ని ఆదుకోమని డిమాండ్ చేస్తే.. సీఎం కేసీఆర్ హెలికాప్టర్ లో తిరిగి ఎకరానికి రూ.పది వేలు సాయం అందిస్తామని చెప్పిన మాటలు మరిచిపోయారని ఇప్పటికైనా వ్యవసాయ, రెవెన్యూ అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించి ప్రభుత్వానికి తక్షణే నివేదిక ఇవ్వాలన్నారు.

పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయాలి

- సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం

నవతెలంగాణ-నాంపల్లి



తెలంగాణ ప్రాజెక్టుల విషయంలో, కృష్ణా నదీ జలాల విషయంలో మోడీ ప్రభుత్వం మితిమీరిన జోక్యం తీసుకోవడం వల్ల జిల్లాలో పెండింగ్ ప్రాజెక్టులు పూర్తికాలేకపోతున్నాయని, ఆ పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం అన్నారు. నల్లగొండ జిల్లా సమగ్ర అభివృద్ధి పెండింగ్ ప్రాజెక్టుల సాధనకై సిపిఐ ఆధ్వర్యంలో చేపట్టిన పాదయాత్ర గురువారం 8వ రోజు నాంపల్లి మండలంలోని తుంగపహాడ్, మల్లపరాజుపల్లి, తిరుమలగిరి, పసునూరు గ్రామాలమీదుగా పాదయాత్ర కొనసాగింది. ఆ గ్రామాల మీదుగా సాగిన పాదయాత్రకు ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నెల్లికంటి సత్యం మాట్లాడారు. నదీజలాల విషయంలో కేంద్రానికి నియంత్రించే అధికారం ఉండే తప్ప పెత్తనం చేసే అధికారం లేదన్నారు. కేంద్రానికి లేని అధికారాన్ని గెజిట్ నోటిఫికేషన్ ఇచ్చిందని ఇది రాజ్యాంగ వ్యతిరేక చర్యని పేర్కొన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన గేజిటు అమలు కాకముందుకే యుద్ధ ప్రాతిపదికన పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయాలన్నారు. ఈ పాదయాత్ర లో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్. అంజా చారి, కురిమిద్దె శ్రీనివాస్, బచ్చనగోని గాలయ్య, గురిజ రామచంద్రం, బొలుగూరి నరసింహ, తీర్పారి వెంకటేశ్వర్లు, ఈదుల బిక్షంరెడ్డి, దుబ్బాక భాస్కర్, బూడిద సురేష్, మండల కార్యదర్శి సుదన బోయిన రమేష్, బరిగెల వెంకటేష్, గిరి రమ, మురళీకృష్ణ, బి జగన్, రమేష్ నేతల రాజు, ఊరుపాక వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

నవతెలంగాణ-పెద్దవూర

పెద్దవూర మండలం నాయనవాని కుంట తండాకు చెందిన రమావత్ దేవుజా కొద్దిరోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందారు. గురువారం మృతిని కుటుంబానికి పెద్దకర్మకు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మన్నెం రంజిత్ యాదవ్ ఆర్థిక సాయంతో పాటు 50 కిలోల బియ్యాన్ని గ్రామస్తుల ఆధ్వర్యంలో కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గోలియానాయక్, అనిల్, రంజిత్, రామ్జా, వినోద్, సురేష్, జానూ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఎల్ఓసీ అందజేత

నవతెలంగాణ-నాంపల్లి

మండలంలోని కేతేపల్లి గ్రామానికి చెందిన పల్లేటి వెంకటమ్మ నిమ్స్ హాస్పటల్ అనారోగ్యంతో చికిత్స పొందుతున్నారు. ఆమెకు ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం మునుగోడు శాసనసభ్యులు కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి లక్ష 50 వేల రూపాయల ఎల్ఓసిని మంజూరు చేయించి గురువారం వెంకటమ్మ కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కోరె యాదయ్య, నంబూరి మధుసూదన్‌రావు, పల్లెటి వెంకటయ్య పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణకు కేంద్రమే అడ్డు

నవతెలంగాణ-పెద్దవూర

కేంద్రంలో అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పిస్తామని చెప్పిన బీజేపీ ఎనిమిదేళ్లయినా ఎన్నికల హామీని అమలుచేయకుండా అడ్డుకుంటుందని నాగార్జున సాగర్ నియోజకవర్గ మాదిగ జేఏసి యూత్ అధ్యక్షులు కలకొండ పరమేష అన్నారు. గురువారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దళిత వ్యతిరేక పార్టీగా పేరుగాంచిన బీజేపీ తన వైఖరికి కొనసాగింపుగా ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత అంశాన్ని విస్మరించిందని విమర్శించారు. కేంద్రం ఎస్సీ వర్గీకరణ పై పార్లమెంట్‌లో బిల్లు పెట్టి చట్టబద్ధత కల్పించాలని లేని పక్షంలో మాదిగ జేఏసీ వ్యవస్థాపక అధ్యక్షులు పిడమర్తి రవి ఆధ్వర్యంలో 100 డప్పులు 1000 చెప్పులతో శవయాత్ర నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మణ్ సైదులు, యాదయ్య పాల్గొన్నారు.

యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిరాహార దీక్ష

నవతెలంగాణ-చిట్యాలటౌన్

చిట్యాల పట్టణంలో ప్రభుత్వ జూనియర్ డిగ్రీ కాలేజీని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఈ నెల 28న శుక్రవారం నిరాహార దీక్ష చేపట్టనున్నారు. నాయకులు పల్లపు చందు, వడ్డెగాని వెంకన్న, చెరుకు బాలకృష్ణ, యవగోని వెంకన్నగౌడ్, పల్లపు నరేందర్‌ల ఆధ్వర్యంలో నిరాహార దీక్ష చేపట్టనున్నట్లు తెలిపారు. నల్లగొండకు వెళుతున్న సందర్భంగా టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి చిట్యాలలో ఆగి దీక్షకు సంఘీభావం తెలపనున్నారని నిర్వాహకులు తెలిపారు.

నిరుద్యోగ నిరసన ర్యాలీని జయప్రదం చేయండి

నవతెలంగాణ-తిరుమలగిరిసాగర్

టీపీసీసీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో మహాత్మా గాంధీ యూనివర్సిటీలో నేడు జరిగే నిరుద్యోగ నిరసన ర్యాలీని జయప్రదం చేయాలని నిరుద్యోగ యువతకు యువజన కాంగ్రెస్ నియోజక వర్గ ఉపాధ్యక్షులు మేరావత్ మునినాయక్ గురువారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. ఉద్యోగ కల్పనలో ప్రభుత్వం విఫలం పై నిరుద్యోగులకు కాంగ్రెస్ పార్టీ భరోసా కల్పించటానికి నిర్వహిస్తున్న నిరుద్యోగ నిరసన ర్యాలి కి టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షులు ఎనుముల రేవంత్ రెడ్డి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు శివసేన రెడ్డి, ఎన్ఎస్ యుఐ రాష్ట్ర అధ్యక్షులు బలమూరు వెంకట్ వస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమానికి సీనియర్ కాంగ్రెస్ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు ,పార్టీ అభిమానులు ,ఎన్ ఎస్ యు ఐ నాయకులు అందరు హాజరుకావాలని కోరారు.

అంగన్వాడీలో వార్షికోత్సవ వేడుకలు

నవతెలంగాణ-తిరుమలగిరిసాగర్

మండలంలోని నెల్లికల్ గ్రామంలోని అంగన్వాడీ రెండవ సంటర్ లో అంగన్వాడీ టీచర్ శ్రీదేవి ప్రాథమిక విద్య వార్షికోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. సూపర్వైజర్ విజయ లక్ష్మి అంగన్వాడీలో ప్రాథమిక విద్యలో భాగంగా ఆట ,పాట, మాటల తరగతిని పూర్తిచేసిన రెండు సంవత్సరాల చిన్నారులకు ప్రతిభ గుర్తింపు కార్డులను అందజేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడారు. ఈ కార్యక్రమంలో చిన్నారుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

తపాలా కార్యాలయం ప్రారంభం

నవతెలంగాణ-దామరచర్ల

మండలంలోని కల్లెపల్లి గ్రామంలో నూతన బ్రాంచ్ తపాలా కార్యాలయాన్ని సూర్యాపేట జిల్లా తపాలా శాఖ సూపరింటెండెంట్ వడ్లమూడి వెంకటేశ్వర్లు, అసిస్టెంట్ సూపరింటెండెంట్ మహమ్మద్ నయీముద్దీన్‌తో కలిసి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి శారదా పాచ్చు నాయక్, జెడ్పిటిసి లలిత హతిరామ్, సర్పంచ్ జనార్ధన్, ఎస్ పి ఎం మోతిలాల్, బి పిఎమ్ తూక్యా నాయక్, బీపీయం బాల సత్యనారాయణ నర్సింహారెడ్డి, ఎర్ర నాయక్, పాల్గొన్నారు.

అంగన్వాడీలో వార్షికోత్సవ వేడుకలు

నవతెలంగాణ-మర్రిగూడ

మర్రిగూడ మండలం కొండూరు గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో గురువారం పూర్వ ప్రాథమిక విద్య వార్షికోత్సవ వేడుకలు నిర్వహించారు. పూర్వ ప్రాథమిక విద్యలో భాగంగా ఆట,పాట,మాటల తరగతిని పూర్తిచేసిన రెండు సంవత్సరాల చిన్నారులకు ప్రతిభ గుర్తింపు కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ యశోద మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు లక్ష్మి, మహేష,చిన్నారులు చిన్న పిల్లల తల్లులు తదితరులు పాల్గొన్నారు

గ్రామశాఖ ఎన్నిక

నవతెలంగాణ-చింతపల్లి



కేసీఆర్ పతనం ఖాయమని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అంగిరేకుల నాగభూషణం అన్నారు. గురువారం చింతపల్లి మండలంలోని కురుమేడు గ్రామంలో మాజీ ఎంపీటీసీ ఉప్పు శ్రీశైలం ఆధ్వర్యంలో గ్రామ శాఖను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గ్రామ శాఖ అధ్యక్షునిగా బుర్రి కృష్ణయ్య, ఉపాధ్యక్షులుగా కురుమేటి మహేష్, ఏకుల జంగయ్యను, ప్రధాన కార్యదర్శిగా అల్వాల శ్రీకాంత్, కోశాధికారిగా గౌని రమేష్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా కురుమేటి అభిలాష్, ఉపాధ్యక్షులుగా గజ్జ అనీలు, ప్రధాన కార్యదర్శిగా బూరెల క్రిష్టియన్, మహిళా మోర్చా అధ్యక్షురాలుగా ధోని అలివేలు, ఎస్సీ మోర్చా అధ్యక్షులుగా కురుమేటి చెన్నైను, బీసీ సెల్ అధ్యక్షులుగా కొప్పుల రాములు, ఎండి.ఇబ్రహీంను ఎన్నుకున్నారు. గ్రామశాఖ అధ్యక్షులుగా ఎన్నుకోబడిన గురు కృష్ణ మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన వారందరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కురుమేటి మాజీ సర్పంచ్ బజారు, గౌను జంగయ్య రౌతు యాదయ్య కురిమేటి రామకృష్ణ, బుర్రి వెంకటయ్య, నాదిరి మల్లేష్, ఏ కుల జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

పీడీఎస్ బియ్యం పట్టివేత

నవతెలంగాణ-చండూర్

అక్రమంగా నిల్వ ఉన్న పీడీఎస్ బియ్యం పట్టుబడిన సంఘటన గురువారం మండలంలోని గుండ్ర పల్లి గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసులు, డీటీఎస్ జిల్లా అధికారి తెలిపిన వివరాల ప్రకారం అదే గ్రామానికి చెందిన ఓ వ్యక్తి చుట్టు గ్రామాల నుండి పిడిస్ బియ్యాన్ని కొనుగోలు చేసుకుని ఇంటి ఆవరణంలో నిల్వ ఉన్న 18 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యాన్ని పోలీసుల సమాచారం మేరకు పట్టుకున్నట్లు డిటిసిఎస్ జిల్లా అధికారి విజయ తెలిపారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.


ఐక్య ఉద్యమాలకు సిద్ధం కావాలి

నవతెలంగాణ-చండూర్

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై ఐక్య ఉద్యమాలకు సిద్ధం కావాలని ఏఐటీయూసీ సీనియర్ నాయకులు ఉజ్జిని రత్నాకర్ రావు పిలుపునిచ్చారు. గురువారం చండూరులో దోటి వెంకన్న అధ్యక్షతన జరిగిన కార్మిక సంఘాల ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. అనేక పోరాట చేసి సాధించుకున్న కార్మిక చట్టాలను నరేంద్ర మోడీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా మార్చుతుందని తెలిపారు. పర్మినెంట్ ఉద్యోగాలు ఇవ్వకుండా కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ విధానం చేపట్టి కార్మికుల రోడ్డున పడేస్తున్నారని వీటికి వ్యతిరేకంగా ఐక్య ఉద్యమాలకు సిద్ధం కావాలని కార్మిక సంఘాలకు పిలిపించారు. ఈ సమావేశంలో సీపీఐ మండల కార్యదర్శి నల్లరాజు సతీష్, హమాలీ కార్మిక సంఘ నాయకులు నల్లగంటి సత్యం,రవి, భవన నిర్మాణ కార్మిక సంఘం రాసాల వెంకన్న పాల్గొన్నారు.

నూతన వధూవరులకు ఆశీర్వాదం

నవతెలంగాణ-చింతపల్లి



చింతపల్లి మండలం దేన్యతండా(గాసిరాం)తండాకు చెందిన కొర్ర శ్రీను -లక్ష్మిల కుమార్తె, శ్రీలత -శ్రీనివాస్ ల నిశ్చితార్థానికి ముఖ్య అతిథిగా హాజరై నూతన వధువరులను దేవరకొండ మాజీ మున్సిపల్ చైర్మన్ వడ్త్య దేవేందర్ నాయక్ ఆశీర్వదించారు. ఆయన వెంట బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మల్లేష్, దేన్య తండా సర్పంచ్ రామావత్ సుజాత కొండల నాయక్, మాజీ ఎంపిటిసి మంగ్యా నాయక్, అంగోత్ రవి, బాషా, కొర్ర దీప్లా, రమేష్, రాకేష్, రాజు, నరేష్ తదితరులున్నారు.

సొంతగూటికి చకిలం...

రేవంత్ రాకతో చేరికల కాక... !

నవతెలంగాణ-నల్లగొండ

రేవంత్ రాకతో నల్లగొండ అసెంబ్లీ నియోజకవర్గం బీఆర్ఎస్ మాజీ నేత చకిలం అనిల్ కుమార్ కాంగ్రెస్‌లోకి వెళ్తున్నారన్న ప్రచారం ఊపందుకుంది. పీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి శుక్రవారం నల్లగొండ మహాత్మా గాంధీ యూనివర్సిటీలో నిర్వహించే నిరుద్యోగ నిరసన ర్యాలీకి హాజరయ్యే సందర్భంగా నల్లగొండలోని దివంగత కాంగ్రెస్ నేత చకిలం శ్రీనివాసరావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించనున్నారు. ఈ సందర్భంగా తన అనుచరులు, మద్దతుదారులతో కలిసి చకిలం అనిల్ కుమార్ కాంగ్రెస్ పార్టీలో చేరుతారన్న ప్రచారం జోరందుకుంది. ముందుగా నిర్ణయించిన మేరకు రేవంత్‌రెడ్డి వెంట పార్టీ సీనియర్లు, ఎంపీలు ఎన్. ఉత్తమ్ కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, కే. జానారెడ్డి, ఆర్. దామోదర్‌రెడ్డిలు హాజరు కావాల్సి ఉంది. వారందరూ హాజరైన పక్షంలో వారి సమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకుంటారన్న ప్రచారం వినిపిస్తోంది. ఒక వేళ జిల్లాకు చెందిన సదరు సీనియర్లు అంతా రాని పక్షంలో తన చేరిక వాయిదా వేసుకోవచ్చని తెలుస్తుంది. ఇప్పటికే ఖమ్మం నేత పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సైతం చకిలం అనిల్‌తో సంప్రదింపులు జరిపారు. పొంగులేటి రాజకీయ వ్యూహంలో భాగంగా ఆయన చకిలంతో పాటు కోదాడకు చెందిన బిఆర్ఎస్ నేత కన్మంత రెడ్డి శశిధర్‌రెడ్డి, నకిరేకల్‌కు చెందిన మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశంతో కూడా టచ్‌లో ఉన్నారని జిల్లా రాజకీయ వర్గాల్లో గట్టి ప్రచారమే సాగింది. అయితే వారంతా పొంగులేటి వెంటే సాగుతారా లేక తమకు ప్రయోజనకరంగా ఉండే సొంత నిర్ణయాల దిశగా వెళ్తారా అన్నది ఆసక్తి రేపుతుంది.


ఇక నల్లగొండ అసెంబ్లీ నియోజకవర్గంకు సంబంధించి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి ప్రత్యామ్నాయంగా చకిలం అనిల్‌ను ప్రోత్సహించే వ్యూహంలో భాగంగా ఇప్పటికే రేవంత్‌రెడ్డి ఆయనను కాంగ్రెస్‌లో చేరాలంటూ సంకేతాలు ఇచ్చారు. ఇదే నియోజకవర్గం నుంచి వెంకట్ రెడ్డికి ప్రత్యామ్నాయంగా ఇప్పటికే దుబ్బాక నరసింహారెడ్డి కూడా టికెట్ రేసులో ఉండడంతో తాను ఆ పార్టీలో చేరితే రాజకీయ భవిష్యత్తు ఏమిటన్న దానిపై చకిలం అనిల్‌కు స్పష్టత లభించడం లేదు.

అటు బీజేపీ నుంచి కూడా చకిలంకు ఆహ్వానం అందింది. బీజేపీలో కోమటిరెడ్డి వెంకటరెడ్డి చేరితే తన పరిస్థితి ఏమిటన్న దానిపై కూడా చకిలంలో అయోమయం రేపుతుంది. ఈ పరిణామాల నేపథ్యంలో భవిష్యత్తు రాజకీయాల దిశగా కాంగ్రెస్ నుంచి గట్టి హామీ లభిస్తే ఆ పార్టీలోకి వెళ్లాలంటూ అనిల్ కుమార్‌కు ఆయన మద్దతుదారుల్లో మెజార్టీ వర్గీయులు సూచిస్తున్నారు.

ఇప్పటికే 22 ఏండ్లు బీఆర్ఎస్‌లో పనిచేసి నష్టపోయిన తనకు మళ్లీ అలాంటి రాజకీయ నష్టం వాటిల్లకుండా భవిష్యత్ రాజకీయాల దిశగా ఆచితూచి అడుగులేయాలని చకిలం అనిల్ నిర్ణయించుకున్నారు. మొత్తంగా తను ఏ పార్టీలో చేరాలన్న దానిపై రాజకీయ గందరగోళంలో ఉన్న చకిలం అనిల్‌కుమార్ చివరకు ఏ పార్టీ వైపు మొగ్గు చూపుతారన్న విషయం నియోజకవర్గ రాజకీయాల్లో ఆసక్తికర అంశంగా మారింది.

బీజేపీ మండల అధ్యక్షుడిగా సైదులు

నవతెలంగాణ-మునుగోడు



బీజేపీ మునుగోడు మండల అధ్యక్షుడిగా మండలంలోని చీకటి మామిడి గ్రామానికి చెందిన తాటికొండ సైదులుని నియమిస్తూ గురువారం జిల్లా కేంద్రంలోని బిజెపి కార్యాలయంలో బిజెపి జిల్లా అధ్యక్షులు కంకణాల శ్రీధర్ రెడ్డి నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సైదులు మాట్లాడారు. తన నియమానికి సహకరించిన వారందరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మునుగోడు అసెంబ్లీ కన్వీనర్ దూడల భిక్షం, బీజేపీ రాష్ట్ర నాయకులు భవనం మధుసూదన్ రెడ్డి , జిల్లా కార్యదర్శి దర్శనం వేణు , సీనియర్ నాయకులు తోటి నారాయణ , పోలే రాజు , నందిపాటి ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

అకాల వర్షాలతో నష్టపోకుండా రైతుల ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలి

నవతెలంగాణ- భూదాన్‌పోచంపల్లి

అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతులను ఆదుకొని అకాల వర్షాలతో నష్టపోకుండా రైతుల ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని బీజేపీ రాష్ట్ర సీనియర్ నాయకులు గూడూరు నారాయణరెడ్డి అన్నారు. గురువారం పోచంపల్లి మండలంలోని ఆలీనగర్ గ్రామంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన అనంతరం మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఇప్పటివరకు ప్రారంభం కాలేదని వెంటనే ప్రారంభించి ధాన్యాన్ని వేగంగా కొనుగోలు చేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగు ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ భువనగిరి అసెంబ్లీ కన్వీనర్ ఛిక్క కృష్ణ, మండల అధ్యక్షుడు చొక్కా రెడ్డి, కిసాన్ మోర్చ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్ మోహన్ రెడ్డి, బిజెపి నాయకులు సురకంటి రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గాంధీభవన్ దీక్షలో భువనగిరి కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ - భువనగిరి

దేశంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బీజేపీ ప్రభుత్వం ఆధ్వర్యంలో చెలరేగుతున్న నియంతృత్వం అణిచివేత అరాచకాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని అఖిలభారత కాంగ్రెస్ కమిటీ ఏఐసీసీ రాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ సంఘటన్ కన్వీనర్ మాజీ ఎంపీ మీనాక్షి నటరాజన్ అన్నారు.బుధవారం ప్రియతమ నేత రాహుల్ గాంధీ పై అనర్హత వేటును నిరసిస్తూ గాంధీభవన్ లో నిర్వహించిన దీక్షలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మీనాక్షి నటరాజన్ ని భువనగిరి మున్సిపల్ మాజీ చైర్మన్ బర్రె జహంగీర్, ఆధ్వర్యంలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు పడిగెల ప్రదీప్, వడిచేర్ల శరత్ యాదవ్ , మహేందర్, మధు కలిశారు. మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ గారు మాట్లాడుతూ ఎఐసిసి, పీసీసీ, కార్యక్రమాలను కచ్చితంగా నిర్వహించి రాబోవు రోజుల్లో కేంద్రంలో రాష్ట్రంలో కొనసాగుతున్న అరాచక నియంతృత్వ పాలనను అంతమొందించే వరకు కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు పార్టీ సైనికులుగా పనిచేస్తామన్నారు.

ఆలేరుటౌన్ : తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో హైదరాబాదులో గురువారం, గాంధీ భవన్ ఆవరణలో కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు, రాహుల్ గాంధీ ని పార్లమెంట్ నుండి భర్త రఫ్ చేసినందుకు నిరసనగా చేపట్టిన సత్యాగ్రహ దీక్ష కార్యక్రమం, రాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ సంఘటన్ ,తెలంగాణ ఆధ్వర్యంలో పంచాయతీరాజ్ సంఘటన అధ్యక్షులు రాచమల్ల సిద్దేశ్వర అధ్యక్షతన జరిగిన సత్యాగ్రహ దీక్ష కార్యక్రమంలో పాల్గొన్న ఆలేరు మాజీ ఎమ్మెల్యే, జడ్పీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ కుడుదుల నగేష్, టీపీసీసీ కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి, పీర్ల ఐలయ్యలు హాజరయ్యారు.

ఆలేరురూరల్ : తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో గాంధీ భవన్ నందు కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు రాహుల్ గాంధీ నీ పార్లమెంటు నుండి బర్తడే చేసినందుకు నిరసనగా చేపట్టిన సత్యాగ్రహ దీక్ష కార్యక్రమంలో ఐఎన్‌టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు జనగాం ఉపేందర్ రెడ్డి హాజరయ్యారు. వారి వెంబడి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్, మాజీ మంత్రివర్యులు ప్రసాద్ రావు, చిన్నారెడ్డి మాజీ ఎమ్మెల్యే కోదండ రెడ్డి జిల్లాస్థాయి మండల స్థాయి కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

29 న జవహర్ నవోదయ ప్రవేశ పరీక్ష

నవతెలంగాణ-పెద్దవూర

ఈనెల 29న ఆరవ తరగతి నవోదయ ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నట్లు చలకుర్తి జవహర్ నానోదయ ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ స్వర్ణలత గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 గంటలు దాటి ఒక్క నిమిషం ఆలస్యమైనా అనుమతింబోమని పేర్కొన్నారు. హల్ టికెట్లను 2- కాపీలు డౌన్లోడ్ చేసుకురావాలని తెలిపారు.



కల్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ

నవతెలంగాణ -తుర్కపల్లి

.మండలంలోని ముల్కలపల్లి, జెతిరామ్ తండా, చొక్ల తండా, పెద్దతండా, రుస్తాపూర్, మోతిరామ్ తండా, రామోజీనాయక్ తండా,వివిధ గ్రామాల్లో మొత్తం 30 కల్యాణ లక్ష్మి పథకం కింద మంజూరైనా చెక్కులను ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ఆదేశాల మేరకు తుర్కపల్లి ఎంపీపీ భూక్యా సుశీల రవీందర్ నాయక్, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ భీకు నాయక్ స్వయంగా గ్రామాల్లో లబ్ధిదారుల ఇంటికి వెళ్లి కల్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచ్ లు, ఎంపిటిసి లు ,బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పిన్నపు రెడ్డి నరేందర్ రెడ్డి, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు కోమిరిశెట్టి నర్సింహులు, వంకరి ప్రసాద్, బానోత్ భాస్కర్ నాయక్,మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్ జాహింగీర్,మరియు నాయకులు, గ్రామస్తులు,ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన తహసీల్దార్, ఎస్ఐ

నవతెలంగాణ - అడ్డగూడూరు



మండలంలోని లక్ష్మీదేవికాల్వ ధాన్యం కొనుగోలు కేంద్ర స్థలం వివాదమై గురువారం తహసీల్దార్ ధశరథ నాయక్ ,ఎస్ఐ ఉదయ్ కిరణ్ గురువారం పరిశీలించారు. ఈ స్థలంలో పీఏసీఎస్ కు ,గౌడకులస్తులకు ,ఎస్సీలకు, స్థలవివాదం జరుగుతుంది .గౌడకులస్తులు వారి కులదైవం కాటమయ్య గుడులు వారిదొడ్ల జాగలో నిర్మాణం చేసుకున్నారు. వారి హద్దు వరకు ఓవైపు రాతి కడిలు నాటగా ఆస్థలం తమకు చెందినదని పీఏసీఎస్ ఫిర్యాదుతో దొడ్లజాగల బాధితులపై కేసు నమోదు చేసి తహసీల్దార్ వద్ద బైండవర్ చేసారు. పీఏసీఎస్ వారు మాభూములు ఎలా పీఏసీఎస్ కు ఎలా కెటాయిస్థారని ప్రశ్నించినందుకు కక్షపూరితంగా కాంగ్రెస్ వారిపై కేసులు పెట్టి బీఆర్ఎస్ వారిపైన కేసులు చేయలేదని బాధితులు ఆరోపించారు. గురువారం తహశీల్దార్, ఎస్ ఐ సమక్షంలోపీఏసీఎస్ సిఈఓ వెంకటేశ్వర్లు తమ సిబ్బందితో దొడ్లకువేసుకున్న కంపతో పాటు రాతి స్థంభాలను తొలగించారు ఎలాంటి అంవాంచనీయ ఘటనలు జరుగకుండా ఎస్ ఆధ్వర్యంలో కొందురు పోలీసులు మఫ్టిలో రాగ ,మరికొందరు ఊరి సమీపంలో మొహారించారు. తహసీల్దార్ వెంటనే కొనుగోలు కేంద్రం ప్రారంభించి ధాన్యం కొనుగోలు చేయాలని రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని సిఈఓను ఆదేశించారు. శుక్రవారం ప్రారంభిస్తామని సిఈఓ తెలిపారు. బాధితరైతులు మేము 1956 నుండి కబ్జాలో ఉన్నాము తమకుతెలియకుండా పీఏసీఎస్ వారు తప్పడు పట్టాచేయించుకోవాలని కుట్ర చేస్తున్నారని కోర్టును ఆశ్రయిస్తామని తగు ఆధారాలతో హైకోర్టు కు వెళ్ళారు. ఈప్రభుత్వ బంచరాయి భూమి సర్వేనెంబర్ 429 లో ఆక్రమించుకున్న భూమి వెలికి తీసి అక్కడ ఉన్న దేవాలయాలు ,శివాలయం, ఎల్లమ్మ గుడి ,దుర్గమ్మ గుడి ,పాపమ్మగుడి, కాటమయ్య గుల్లకే చెందేటట్లు చూడాలని పలువురు రైతులు పేర్కొన్నారు. పండుగలు నిర్వహణ తదనంతరం మార్కెట్ నిర్వహణకు మాకు అభ్యంతరం లేదని పలువురు రైతులు తెలిపారు.

సంఘటిత రైతాంగ ఉద్యమాలకోసం పోరాడుదాం

- రైతు కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.భాస్కర్

నవతెలంగాణ -ఆలేరుటౌన్



రైతాంగ ఉద్యమాలపై సంఘటితంగా పోరాడుదామని, దేశంలో పాలకులు తెస్తున్న సంస్కరణలకు , రైతు చట్టాలకు వ్యతిరేకంగా బలమైన సంఘటిత రైతాంగ ఉద్యమాలు నిర్వహిద్దామని ,అఖిలభారత రైతు కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి భాస్కర్ అన్నారు.ఎస్ కన్వెన్షన్ హాల్ లో జరుగుతున్న ఐఎఫ్‌టీయూ రాష్ట్ర రెండవ మహాసభల లో ముఖ్యఅతిథిగా హాజరై ఆయన గురువారం మాట్లాడారు మూడవరోజు కార్యదర్శి నివేదిక ఉద్యమ సమీక్షను నిర్వహించి అనంతరం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది.. ఈ సందర్భంగా పలు తీర్మానాలు ఆమోదించారు. ఫారెస్ట్ లో పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని, పోడు భూముల్లో కందకాలు నిలిపివేసి రైతుబంధు వర్తింపజేయాలని, అకాల వర్షం తో నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకుని నష్టపరిహారం అందించాలని, వ్యవసాయ చట్టాలను రద్దు చేయాలని, పెరుగుతున్న ధరల కనుగుణంగా రైతు కూలీలకు చట్టం తేవాలని, దళితులు మైనార్టీల పట్ల జరుగుతున్న దాడులను అరికట్టాలని, ప్రశ్నించే గొంతుకులపై పౌర హక్కుల నేతలపై జరుగుతున్న దాడులు నిషేధాలను కేసులను రద్దుచేసి సాయిబాబా వరవరరావు రావాలని విడుదల చేయాలని పలు తీర్మానాలు చేశారు.

నూతన కార్యవర్గం 19 మందితో ఎన్నిక

అధ్యక్షులుగా మామిడాల బిక్షపతి, ఉపాధ్యక్షులుగా జడ సత్యనారాయణ, ఎదల పెల్లి సత్యం, ప్రధాన కార్యదర్శిగా బి. భాస్కర్ ,సహాయ కార్యదర్శిగా గౌని ఐలయ్య, మొగిలి ప్రతాపరెడ్డి ,కోశాధికారిగా దేశెట్టి రామచంద్రం, సభ్యులుగా ఎల్ భీమన్న గంగారెడ్డి, బుర్కా ఎంకన్న , ముత్తారం గిరి , చిలువేరు ఉప్పలయ్య, బానోతుల గంగారావు ,గోవర్ధన్ గోపి, రాములను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు కళ్ళేపు ఆ డవయ్యా , ఇక్కిరి సహదేవ్ , గడ్డం నాగరాజు, పంజాల మురళి, ఎలగందుల సిద్దులు, టంగుటూరు సర్పంచ్ కట్ట సమర సింహారెడ్డి ,సభ్యులు, రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి వచ్చిన ప్రతినిధులు పాల్గొన్నారు.

ఘనంగా భగీరథ మహర్షి జయంతి ఉత్సవాలు

నవతెలంగాణ -భువనగిరిరూరల్



భగీరథ మహర్షి జయంతి ఉత్సవాల సందర్భంగా జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి కలెక్టరేట్ సమావేశం మందిరంలో వారి చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ దీపక్ తివారీ ,కలెక్టరేట్ పరిపాలనాధికారి నాగేశ్వరా చారి, జిల్లా అధ్యక్షులు భుర్లుపల్లి నర్సింహా సగర , జిల్లా సలహాదారులు రాసాల వెంకటేశం సాగర్, రాష్ట్ర ప్రచార కార్యదర్శి ప్యాట లక్ష్మిపతి, ఛుర్లపల్లి శ్రీనివాస్ , రాష్ట్ర సగర సంఘం ఉపాధ్యక్షులు వడ్డేపల్లి రాములు సాగర్, ఎదుటి తిరుమలేష్ సగర , రాష్ట్ర యువజన కమిటీ మెంబర్ కల్లెట్ల నాగరాజు, బిక్షం, శివ, ధనరాజ్ , రాసాల నరేష్ గోపాల , శివ కుమార్ , కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

ఆలేరుటౌన్ : పురపాలక సంఘంలో గురువారం భగీరథ మహర్షి జయంతి ఉత్సవాల సందర్భాన్ని పురస్కరించుకొని మున్సిపల్ కార్యాలయం ఆవరణలో భగీరథ మహర్షి చిత్రపటానికి మూడవ వార్డు కౌన్సిలర్ బేతి రాములు పూలమాలలు వేసి జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సూపర్వైజర్ యాదగిరి , కంప్యూటర్ ఆపరేటర్ ఎండి జెయనుద్దీన్, సిబ్బంది పాల్గొన్నారు.

ఆలేరురూరల్ : మండలంలోని టంగుటూరు గ్రామంలో గ్రామ ఉపసర్పంచ్ నీల రామన్న ఆధ్వర్యంలో భగీరథ మహర్షి జయంతి వేడుకలను గ్రామపంచాయతీ ఆవరణ ముందు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో దొంతిరి రాం నరసింహారెడ్డి ,దూడల లక్ష్మయ్య ,అమరేందర్ రెడ్డి ,బద్రిష్, గోపాల్ ,సిద్దేశ్వర్ ,నాగరాజు, బిక్షం రెడ్డి, సుదర్శన్ ,శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

29న మహనీయుల జయంతి ముగింపు ఉత్సవాలు

నవతెలంగాణ - రాజాపేట

మండల కేంద్రంలోఈనెల 29న,శనివారం రోజున, అంగడి బజార్లో, జరిగే మహనీయుల ఉత్సవాల ముగింపు సభను, విజయవంతం చేయాలని మహనీయుల ఉత్సవ కమిటీ సెక్రటరీ జనరల్, ఇంజ మహేష్, పిలుపునిచ్చారు.గురువారం స్థానికంగా ఆయన విలేకర్లతో మాట్లాడారు. ఈ కార్యక్రమం లో పార్టీలకతీతంగా, అన్ని కుల సంఘాలు, విద్యార్థి సంఘాలు, అందరూ హాజరై ఈ సభను విజయవంతం చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో, మహనీయుల ఉత్సవ కమిటీ సభ్యులు, జూకంటి ప్రవీణ్ కుమార్,రామ్ గొల్ల శ్రీనివాస్,ఎర్ర గోకుల నాగార్జున,మోత్కుపల్లి నవీన్ కుమార్, పెద్దోళ్ళ సమ్మయ్య, వెంకటాపురం అశోక్, కొలిపాక యాదగిరి పాల్గొన్నారు.

తిరునగరి వర్ధంతి

నవతెలంగాణ -ఆలేరుటౌన్

ఆలేరు పట్టణంలో గురువారం దాశరథి పురస్కార గ్రహీత , కవి తిలక డాక్టర్ తిరునగారి ద్వితీయ వర్ధంతి పురస్కరించుకొని శ్రీ రామకృష్ణ విద్యాలయం కరస్పాండెంట్ బండిరాజుల శంకర్ ఆధ్వర్యంలో తిరునగారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సాహితీలోకములో తిరునగరి పాత్ర ఘననీయమైనదని బండి రాజుల శంకర్,జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు డా. పోరెడ్డి రంగయ్య కొనియాడారు.ఈ కార్యక్రమంలో కొరుటూరు సత్యనారాయణ, పంగ భిక్షపతి, జూకంటి సిద్ధులు, నంద గంగేశ్, మోహన్ పాల్గొన్నారు.

'బీఆర్ఎస్‌లో చేరింది ఇద్దరే'

నవతెలంగాణ -ఆలేరు రూరల్

ఆలేరు మండలం సారాజిపేట గ్రామం నుండి 200 మంది బీఆర్ఎస్ పార్టీలో చేరడం అనేది తప్పుడు సమాచారమని కేవలం ఇద్దరు మాత్రమే కాంగ్రెస్ పార్టీ నుండి చేరారని ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు చిలుకు కిష్టయ్య పేర్కొన్నారు. గురువారం మండలంలోని షారాజీపేట గ్రామంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గ్రామం మొత్తం మీద వివిధ పార్టీలు కలిసి 200 మంది ఉండాలని 200 మంది చేరారని తప్పుడు ప్రచారం చేయడం కరెక్ట్ కాదు అని మండిపడ్డారు. సారాజుపేటలో అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉందని తెలిపారు .ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు కాంతి నాగరాజు, ఉపాధ్యక్షులు పెండ్యాల నాగరాజు, నాయకులు వెంకటేష్ ,లాలూ ప్రసాద్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

బియ్యం పంపిణీ

నవతెలంగాణ - రాజాపేట

మండలంలోని సోమారం గ్రామానికి చెందిన మాటూరి శివ రాజా ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. వారి కుటుంబానికి టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బీర్ల ఐలయ్య సహకారంతో 50 కిలోల సన్న బియ్యం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మహేందర్ గౌడ్, శ్రీలం జగన్మోహన్ రెడ్డి అధ్యక్షులు నారెడ్డి కమలాకర్ రెడ్డి, శీలం శ్రీనివాస్ రెడ్డి, జంగ యాదగిరి, జంగ, శీలం రామ్ రెడ్డి, రాజమల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

రైటింగ్ పాడ్స్ పంపిణీ

నవతెలంగాణ - భువనగిరి

జిల్లా కేంద్ర కార్యాలయంలో పోటీ పరీక్షల కోసం గ్రంథాలయం వస్తున్న విద్యార్థులకు మాజీ తహసిల్దార్ మోహన్ రెడ్డి సోంత నిధులతో రైటింగ్ ప్యాడ్స్ ను బుధవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ ల చైర్మెన్ డాక్టర్ జడల అమరేందర్ గౌడ్, గ్రంథాలయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

నేడు సభను విజయవంతం చేయండి

నవతెలంగాణ-చండూర్

టీపీసీసీ అధ్యక్షులు ఎనుముల రేవంత్ రెడ్డి పిలుపు మేరకు నేడు నల్లగొండ జిల్లా కేంద్రం నడిబొడ్డున క్లాక్ టవర్ సెంటర్లో జరిగే నిరుద్యోగ ర్యాలీని విజయవంతం చేయాలని మున్సిపల్ పట్టణ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు వడ్డేపల్లి భాస్కర్ సాగర్ గురువారం ఒక ప్రకటన లో కార్యకర్తలకు పిలుపునిచ్చారు. టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చలమల కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో చండూరు మండల మున్సిపల్ పట్టణ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు నాయకులు కార్యకర్తలు విద్యార్థులు మేధావులు నిరుద్యోగ యువత వేలాదిగా తరలిరావాలని కోరారు.

మిర్యాలగూడ : ఈనెల 28న నల్గొండలోని మహాత్మా గాంధీ యూనివర్సిటీ వద్ద తలపెట్టిన నిరుద్యోగ నిరసన ర్యాలీకి నిరుద్యోగులు అధిక సంఖ్యలో హాజరుకావాలని పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తమ్మడబోయిన అర్జున్ పిలుపునిచ్చారు. గురువారం స్థానిక రాజీవ్ భవన్‌లో వారు విలేకరులతో మాట్లాడారు. నేడు మహాత్మా గాంధీ యూనివర్సిటీ నుండి బైక్ ర్యాలీ అక్కడి నుండి నల్లగొండ వై జంక్షన్ వరకు చేరుకొని అక్కడినుండి పాదయాత్రగా బయలుదేరి క్లాక్ టవర్ సెంటర్ దగ్గర బహిరంగ సభ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టీపీసీసీ అధ్యక్షుడు ఎనుముల రేవంత్ రెడ్డి, జిల్లా ముఖ్య నేతలు పాల్గొంటారని చెప్పారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు షేక్ అజార్, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు సిద్దునాయక్, మాజీ సర్పంచ్ జంగిలి లింగయ్య, పోటేపాక వినయ్, గుడిపాటి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

భగీరథ జయంతి వేడుకలు

నవతెలంగాణ-చండూర్

మండలంలోని చామలపల్లి గ్రామంలో సగర సంఘం ఆధ్వర్యంలో గురువారం భగీరథ జయంతి సందర్భంగా ఆ సంఘం సభ్యులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు.

ఉపాధి హామీ పనులను పరిశీలన

నవతెలంగాణ-మునుగోడు

మండలంలోని గూడపూర్ గ్రామంలోని చెరువులో ఉపాధి కూలీలు చేపడుతున్న పనులను ఎంపీడీవో విజయభాస్కర్ గురువారం పరిశీలించారు. కూలీల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోజు రోజు పెరుగుతున్న ఎండల తీవ్రతకు ఇబ్బందులకు గురి కాకుండా ఉపాధి హామీలకు వచ్చే కూలీలు ఉదయం పూటనే పనులను ముగించుకోవాలని సూచించారు. తదనంతరం కొరటికల్ గ్రామంలోని నర్సరీ మొక్కలను పరిశీలించారు. మొక్కల పెంపకాల కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులకు ప్రజాప్రతినిధులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో సుమలత, సర్పంచులు కంచి జ్యోతి ప్రసాద్, వల్లూరు పద్మా లింగయ్య, ఏపీవో శ్రీనయ్య ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడిగా చిక్కొండ పెద్దిరాజు

నవతెలంగాణ-చింతపల్లి



బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడి గా చిక్కొండ పెద్దిరాజును రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి, మండల అధ్యక్షులు దొంతం. చంద్రశేఖర్ రెడ్డి కుర్మేడు గ్రామ శాఖను నియమిస్తూ నియామక పత్రాన్ని అందజేశారు. అనంతరం గ్రామ శాఖ అధ్యక్షులు మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. చిక్కొండ పెద్దిరాజు మాట్లాడుతూ గ్రామ శాఖ అధ్యక్షునిగా నియమించినందుకు రాష్ట్ర నాయకులు కంకణాల వెంక రెడ్డికి, మండల అధ్యక్షుడు దంతం చంద్రశేఖర్ రెడ్డికి దేవరకొండ శాసనసభ్యులు రవీంద్ర కుమార్‌కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అండేకార్ వెంకటేష్, వ్యవసాయ మార్కెట్ సింగిల్ విండో డైరెక్టర్ అండేకర్ అశోక్, మాజీ సర్పంచ్ నాది రమేష్, మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు చాంద్ పాషా, తేరేటిపల్లి శేఖర్, కానుగుల ఆనంద్, పాడాల జంగయ్య, గోరటి మహేష్, దండేటి కర్ నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే రవీంద్ర కుమార్‌ను అభినందించిన సీఎం కేసీఆర్

నవతెలంగాణ-దేవరకొండ



బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ తెలంగాణా భవన్ నందు సీఎం కేసీఆర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో దేవరకొండ శాసన సభ్యులు, బీఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్‌ను సీఎం కేసీఆర్ అభినందించారు. దేవరకొండ నియోజకవర్గంలో భారీగా పార్టీలో చేరికలు, గ్రామ, గ్రామన "మన ప్రభుత్వం-మన పథకాలు" వంటి అద్భుతమైన కార్యక్రమాలు చేస్తున్న ఎమ్మెల్యేను బీఆర్ఎస్ ఆవిర్భావ సభలో అభినందించారు. నియోజకవర్గంలో రవీంద్ర కుమార్ భారీ మెజార్టీతో గెలుపు ఖాయం అని ఆయన ధీమా వ్యక్తంచేశారు.

త్రవ్విన గుంతలతో పొంచి ఉన్న ప్రమాదం

నవతెలంగాణ-చిట్యాలటౌన్

చిట్యాల పట్టణంలోని పలు వార్డుల్లో మిషన్ భగీరథ నీటి సరఫరా పైప్ లైన్ లీకేజీలను లోపాలను సరి చేయడానికి గుత్తేదారు గుంతలను తవ్వారు. మరమ్మతుల అనంతరం తవ్విన మట్టిని తిరిగి పూడ్చకపోవడంతో సమీపంలోని గృహస్థులు ఇబ్బంది పడుతున్నారు. రోజుల తరబడి అలాగే పూడ్చకుండా ఉన్న గుంతల్లో ఎవరైనా పడే ప్రమాదం పొంచి ఉంది. అధికారులు, ప్రజాప్రతినిధులు దీనిని పై దృష్టి సారించి గుంతలను పూడ్చాలని ప్రజలు కోరుతున్నారు.

ప్రాజెక్టుల పూర్తికై సీపీఐ ప్రచార జాత

- సీపీఐ నాయకులు ఉజ్జిని రత్నాకర్‌రావు

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



నకిరేకల్ నియోజకవర్గంలో దశాబ్ద కాలంగా పెండింగ్‌లో ఉన్న బీ.వెల్లంల ప్రాజెక్టు, ధర్మారెడ్డి పల్లి, పిల్లాయిపల్లి కాలువలను పూర్తి చేయాలని సీపీఐ సీనియర్ నాయకులు ఉజ్జిని రత్నాకర్‌రావు డిమాండ్ చేశారు. సిపిఐ రాష్ట్ర సమితి పిలుపుమేరకు చేపట్టిన ప్రచార జాతను బి.వెల్లంల ప్రాజెక్టు వద్ద గురువారం జెండా ఊపి రత్నాకర్‌రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నల్గొండ జిల్లాలో ఎస్ఎల్‌బీసీ సొరంగం, బి వెల్లంల ప్రాజెక్టు సరిపడా నిధులు కేటాయించక పోవడం వల్ల నేటికీ పెండింగ్ ప్రాజెక్టులుగా మారాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం మతోన్మాద విధానాల మూలంగా దేశ లౌకిక వ్యవస్థకే పెను ప్రమాదం పొంచి ఉందని ఆయన ఆరోపించారు. సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి లోడంగి శ్రవణ్‌కుమార్ మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వం చేసిన వాగ్దానాలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తుందని విమర్శించారు. ఈ ప్రచార జాత కార్యక్రమంల్లో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పబ్బు వీరస్వామి, నార్కట్‌పల్లి మండల కార్యదర్శి పెండ్యాల శంకర్, చిట్యాల మండల కార్యదర్శి ఎండి.అక్బర్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు ఎండి.జాంగిర్ మండలాల నాయకులు ఎస్కే షరీఫ్, మేకల బిక్షం, తదితరులు పాల్గొన్నారు.

ఆగ్రోసకు అగ్రిబిజినెస్ సమ్మిట్ అవార్డు

నవతెలంగాణ-మిర్యాలగూడ

తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ పరిశ్రమల అభివృద్ధి సంస్థ(టీఎస్ ఆగ్రోసకు) అగ్రిబిజినెస్ 2023 అవార్డు దక్కింది. ఇండియన్ ఇంటర్నేషనల్ క్రాప్ ప్రొటెక్షన్ ఎక్స్‌పో కార్యక్రమం హైదరాబాద్‌లోని పార్క్ హయత్ హోటల్లో నిర్వహించారు. వ్యవసాయం, వ్యవసాయ అనుబంధ రంగాల్లో ప్రతిభ కనబర్చిన సంస్థల ప్రతినిధులకు అగ్రి బిజినెస్ సమిట్ లైఫ్ టైమ్ అచీవ్‌మెంట్ అవార్డులు ప్రధానం చేశారు. అగ్రి బిజినెస్ సమిటును వ్యవసాయ రంగానికి సంబంధించిన ఒక ముఖ్య కార్యక్రమంగా భావిస్తారు. తెలంగాణా రాష్ట్రంలో 1050 కి పైగా ఆగ్రో రైతు సేవా కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులకు సేవాలందించడాని గుర్తించి ఈ అవార్డు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజనరెడ్డి హాజరై అవార్డులు ప్రధానం చేశారు. ఈ అవార్డును ఆగ్రోస్ చైర్మన్ తిప్పన విజయ సింహారెడ్డి మేనేజింగ్ డైరెక్టర్ కే.రాములు అందుకున్నారు. ఈ సందర్భంగా విజయ సింహారెడ్డి మాట్లాడుతూ రైతులకు మరిన్ని ఆధునిక సేవ కార్యక్రమాలు అందించేందుకు కృషి చేస్తానని చెప్పారు. ఈ అవార్డు రావడం ఆనందదాయకమని తెలిపారు.

అండర్పాస్‌లు నిర్మించాలి

నవతెలంగాణ-కేతపల్లి

హైదరాబాద్ - విజయవాడ 65వ నెంబర్ జాతీయ రహదారి పై చీకటి గూడెం, కేతపల్లి గ్రామాల వద్ద అండర్ పాస్ బ్రిడ్జిలను నిర్మించాలని కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర కోఆర్డినేటర్, నల్లగొండ, యాదాద్రి భువనగిరి జిల్లాల ఇన్‌చార్జి అలుగుబెల్లి మహేందర్‌రెడ్డి కోరారు. కేతపల్లిలో గురువారం విలేకరులతో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన హాట్‌స్పాట్ కేంద్రాలకు అనుమతి మంజూరు చేయించిన భువనగిరి ఎంపీకోమటిరెడ్డి వెంకటరెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. గత నెల రోజుల్లో కేతపల్లి కేంద్రానికి చెందిన గ్యాస్ డీలర్ జ్యోతిలక్ష్మి, జటంగి బిక్షమయ్య ప్రమాదాలకు గురై మరణించినారని చెప్పారు. ఈ ప్రాంతంలో ఎక్కువగా మరణాలు సంభవిస్తున్నందున ఇక్కడ అండర్ పాస్ బ్రిడ్జిలు మంజూరు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ విలేకరుల సమావేశంలో టిపిసిసి మైనార్టీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎండి యూసుఫ్ జానీ, డిసిసి కార్యదర్శి కోట పుల్లయ్య గ్రామ శాఖ అధ్యక్షులు భయ్యా ముత్తయ్య యాదవ్ పాల్గొన్నారు.

వాసవి క్లబ్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు

నవతెలంగాణ-మిర్యాలగూడ

వాసవి క్లబ్, లైన్స్ క్లబ్ ఆర్ప్ జన్మదినోత్సవం సందర్భంగా మిర్యాలగూడ ఏరియా హాస్పిటల్‌లో అంగరంగ వైభవంగా నిర్వహించారు. పేషంట్లకు, పేషెంట్ సహాయకులకు300 మందికి ఇడ్లీ, వడ, అరటి పండ్లు మజ్జిగ పంపిణీ చేశారు. ఆర్టీసీ బస్టాండ్ చలివేంద్రం ఆవరణలో నిమ్మకాయ జ్యూస్ పంపిణీ చేశారు. అంతకుముందు వాసవిభవన్‌లో వాసవి క్లబ్ ఐపిసి మిట్టపల్లి విజయ భాస్కర్ జెర్సీ సామా శ్రీనివాస్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ రక్తదాన శిబిరంలో వాసవి క్లబ్, లైన్స్ క్లబ్ సభ్యులు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో మిట్టపల్లి విజయ్ భాస్కర్, మండలపు శ్రీనివాస్, సంతోషి వాసవి పారేపల్లి మాధవి రామలింగయ్య ఎనగండ్ల లింగయ్య చీదళ్ల శ్రీధర్ ముక్క పాటి వెంకటేశ్వరరావు డాక్టర్ జాడి రాజు కోల సైదులు ముదిరాజ్ ఏమారి మురహరి భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

వీఓఏల వంటా వార్పు కార్యక్రమం

నవతెలంగాణ-మర్రిగూడ



మర్రిగూడ మండల కేంద్రంలో ఐకెపి వివోఎలు చేపట్టిన నిరవధిక సమ్మె గురువారం 11వ రోజుకు చేరుకుంది. సమ్మెలో భాగంగా వివోఎ లు రోడ్డుపై వంటావార్పు కార్యక్రమం నిర్వహించి, రోడ్డుపైనే భోజనం చేసి ప్రభుత్వానికి నిరసన తెలిపారు. సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య సమ్మెకు సంఘీభావం తెలిపి, ప్రభుత్వం స్పందించి వివోఎ ల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

కోమటిరెడ్డి వెంకటరెడ్డికి పాలాభిషేకం

నవతెలంగాణ-కేతపల్లి

నేషనల్ హైవేస్ సర్వీస్ రోడ్లకు, అండర్ పాస్ వ్యవస్థకు 40020 కోట్లు కేంద్ర ప్రభుత్వంచే మంజూరు చేయించినందుకు గురువారం కేతపల్లి మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో భువనగిరి పార్లమెంట్ సభ్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డికి కేతపల్లి మండల కేంద్రంలో పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో కేతపల్లి కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు కంపసాటి శ్రీనివాస్ యాదవ్, పిఎసిఎస్ చైర్మన్ బోళ్ల వెంకట్ రెడ్డి, కేతపల్లి మండల పరిషత్ అధ్యక్షులు పేరుమల్ల శేఖర్, గుడివాడ ఎంపిటిసి గాజుల ప్రమీల, ప్రభాకర్, కొప్పోలు గ్రామ శాఖ అధ్యక్షులు కప్పల సైదులు తదితరులు పాల్గొన్నారు.

రిలే నిరాహార దీక్షకు గౌడ సంఘంమద్దతు

నవతెలంగాణ-మునుగోడు

మండలంలోని కిష్టాపురం గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేపడుతున్న ఫార్మా కంపెనీ అనుమతులు రద్దు చేయాలని ఫార్మా కంపెనీకి వ్యతిరేకంగా చేపడుతున్న 7వ రోజు రిలే నిరాహార దీక్షకు గురువారం గౌడ సంఘం ఆధ్వర్యంలో దీక్షకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా గౌడ సంఘం అధ్యక్షులు జాజుల నరసింహ గౌడ్ మాట్లాడుతూ ఫార్మా కంపెనీల వల్ల మా ప్రాంత ప్రజలకు నష్టం జరుగుతుందని అదేవిధంగా తక్షణమే ఫార్మా కంపెనీ రద్దు చేయాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసి జాజుల అంజయ్య గౌడ్, ఫార్మా వ్యతిరేక కమిటీ అధ్యక్షులు ఎంపిటిసి భీమనపల్లి సైదులు, గ్రామ కమిటీ అధ్యక్షులు నందిపాటి వెంకన్న, గౌడ సంఘం అధ్యక్షులు జాజుల నరసింహ, వెంకటయ్య, రవి తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగును శిబిరం ప్రారంభం

నవతెలంగాణ-పెన్ పహాడ్

మండల పరిధిలోని దుబ్బతండ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన రెండవ విడత కంటి వెలుగు కేంద్రాన్ని సర్పంచ్ బొడినరహరి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామంలో కంటి సమస్యలు ఉన్న వారందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఇఒ చంద్రశేఖర్, ఎంఎల్ హెచ్పీ యూన్సీ, ఉపసర్పంచ్ భాస్కర్, పంచాయితీ కార్యదర్శి శివనాయక్, వార్డు సభ్యులు యశోద రవీందర్, మమత, రవి, ప్రవీణ్, బిక్షమ్మ, పెద్దలు ఊరుకొండ రాధాకృష్ణ, రాంబాబు, భిమ్ల, హుస్సేన్, ఏఎన్ఎంలు, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.



పాదయాత్ర ముగింపు సభను జయప్రదం చేయండి

డీఎస్పీ రాష్ట్ర కమిటీ సభ్యులు గిరి మహారాజ్

నవతెలంగాణ-మర్రిగూడ

డీఎస్పీ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ విశారదన్ మహారాజ్ స్వరాజ్య స్థాపనకై చేపట్టిన పదివేల కిలోమీటర్ల పాదయాత్ర ముగింపు సభను జయప్రదం చేయాలని డీఎస్పీ రాష్ట్ర కమిటీ సభ్యులు గిరి మహారాజ్ అన్నారు. గురువారం మర్రిగూడ మండలం దామెర భీమనపల్లి గ్రామంలో ముగింపు సభకు సంబంధించిన గోడపత్రిక ఆవిష్కరణ సందర్భంగా మాట్లాడారు. ఈనెల 30న హైదరాబాద్ సరూర్ నగర్ క్రీడా మైదానంలో జరిగే భారీ బహిరంగ సభకు మండలం నుండి ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు వినోద్ మహారాజ్, రాజు మహారాజ్, జగన్ మహారాజ్, వివిధ గ్రామాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

అక్రమ అరెస్టులను ఖండించండి

నవ తెలంగాణ- ఆత్మకూర్ ఎస్

మండలంలోని కందగట్ల గ్రామ ఎస్సీ కాలనీలోని దళితుల ఇండ్లపై దాడులు నిర్వహించి అక్రమంగా అరెస్టు చేశారని , అందరూ ఖండించాలని మహాజన సోషలిస్టు పార్టీ మాదిగ, రిజర్వేషన్ పోరాట సమితి జిల్లా ఇన్‌చార్జి యాతాకుల రాజన్న మాదిగ అన్నారు. గురువారం గ్రామాన్ని సందర్శించి బాధిత కుటుంబాలను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన` వారం రోజులుగా ఎస్సీ కాలనీలో మంచినీళ్లు రాకపోవడంతో గ్రామపంచాయతీ సిబ్బందితో కొంతమంది యువకులు నీళ్లు రావడంలేదని చరవాణిలో మాట్లాడితే అతడు మీకు నీళ్లు రావురా అని కులం పేరుతో దూషిస్తూ అసభ్యంగా మాట్లాడారన్నారు. అవమానపడ్డ ఆ యువకులు గ్రామ సర్పంచ్ తో విషయాన్ని చెబితే సర్పంచ్ కూడా వినిపించుకోకుండా దాటవేశారన్నారు. ఈ విషయంపై సదర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారన్నారు. పోలీసులు ఎలాంటి విచారణ జరుపకుండా పోలీసులు అత్యుత్సాహాన్ని ప్రదర్శించారు. అదేవిధంగా కులాల మధ్య చిచ్చుపెట్టే విధంగా సర్పంచి తీరు ఉందని ఈ గ్రామంలో సర్పంచి ,ఆయన కుమారుడు కుల వివక్ష, కుట్రలు దాడులను ప్రోత్సహిస్తున్నారన్నారు. దళిత యువకులు గాని గ్రామంలో సిబ్బంది గాని ఘర్షణ పడితే దానికి చట్టం ఉంది కానీ అర్ధరాత్రి వేళ పోలీసులు దాడి చేసి దామోదరు, మహేష్ ,రాజశేఖర్‌లను అక్రమంగా అరెస్టు చేశారన్నారు. వారిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పి,ఎమ్మార్పీఎస్ నాయకులు లి మండల కన్వీనర్ మేడి కృష్ణ ములకలపల్లి రవి మాదిగ ,మారేపల్లి జగన్ మాదిగ, చింత వినయ్ బాబు, కుషనపెల్లి వెంకన్న మాదిగ, లక్ష్మమ్మ,వెంకటమ్మ ,సంధ్య, గ్రామ ప్రజలు మాదిగ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

ర్యాలీని జయప్రదం చేయండి

నవతెలంగాణ-నకిరేకల్

ఈనెల 28న నల్లగొండలో జరిగే నిరుద్యోగ నిరసన ర్యాలీని జయప్రదం చేయాలని టిపిసిసి రాష్ట్ర మాజీ కార్యనిర్వాహక కార్యదర్శి దైద రవీందర్ కోరారు గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఉద్యోగాల కల్పనలో ప్రభుత్వ విప్లవం పై నిరుద్యోగులకు కాంగ్రెస్ పార్టీ భరోసా కల్పించడానికి నిరుద్యోగ నిరసన కార్యక్రమాన్ని నిర్వహిస్తుందన్నారు. ఈ కార్యక్రమానికి టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి హాజరవుతున్నాడని తెలిపారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

సిలబస్ తొలగింపుపై ఆగ్రహం

నవతెలంగాణ-నకిరేకల్

సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ పదో తరగతి పాఠ్యాంశాల్లోని సైన్స్ సిలబస్ నుంచి జీవ పరిణామ సిద్ధాంతాన్ని ఉపసంహరించాలని ఎన్‌సీఈఆర్‌టీ తీసుకున్న నిర్ణయంపై వందలాది మంది శాస్త్రవేత్తలు, సైన్స్ టీచర్లు, విద్యావేత్తలు ఆందోళన వ్యక్తం చేశారని జనవిజ్ఞానవేదిక తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యుడు కనుకుంట్ల విద్యాసాగర్ రెడ్డి పేర్కొన్నారు గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ సైంటిఫిక్ టెంపర్(శాస్త్రీయ దృక్పథం) ను అభివృద్ధి చేసుకోవడం కోసం పరిణామ ప్రక్రియను అర్థం చేసుకోవడం చాలా ముఖ్యమని తెలిపారు. దీని గురించి విద్యార్థులకు తెలియజేయక పోవడాన్ని తప్పుబట్టారు. ఎన్‌సీఈఆర్‌టీ ఇటీవల విడుదల చేసిన డాక్యుమెంట్‌లో, పదో తరగతి టెక్స్ట్ పుస్తకాల్లో సైన్స్ సబ్జెక్టులో చాప్టర్-9ను కేవలం 'హెరెడిటీ'గా మాత్రమే ఉంచినట్లు తెలిపింది. అంతకుముందు ఈ చాప్టర్ 'హెరెడిటీ అండ్ ఇవల్యూషన్' అని ఉండేదన్నారు. ఈ చాప్టర్ నుంచి తొలగించిన భాగాల్లో, లిచార్లెస్ రాబర్ట్ డార్విన్,లి ఆరిజిన్ ఆఫ్ లైఫ్ ఆన్ ఎర్త్, మాలెక్యులార్ ఫైలోజెనీ, ఇవల్యూషన్, ట్రేసింగ్ ఇవల్యూషనరీ రిలేషన్‌షిప్స్ వంటివి ఉన్నాయన్నారు.

ఉపాధి కూలీలకు కనీస సౌకర్యాలు కల్పించండి

నవతెలంగాణ-నకిరేకల్

ఉపాధి కూలీలకు పని ప్రదేశాలలో కనీస వసతులు కల్పించాలని ఎంపీపీ బాచుపల్లి శ్రీదేవి గంగాధర్ రావు డిమాండ్ చేశారు గురువారం మండలంలోని మర్రూరు గ్రామంలో ఉపాధి కార్మికులతో మాట్లాడారు. అనంతరం గ్రామంలోని అంగన్వాడి కేంద్రాలను, గ్రామ నర్సరీని, తన నిధుల నుండి మంజూరు చేసిన సిసి రోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులను పరిశీలించారు. ఆమె వెంట ఎంపీ ఓ నాగలక్ష్మి, సర్పంచ్ వలిశెట్టి స్వప్న శ్యాంసుందర్, కార్యదర్శి జగన్, ఫీల్డ్ అసిస్టెంట్ వెంకన్న, బిజీఆర్ సైన్యం ప్రతినిధులు పాల్గొన్నారు.

డిగ్రీ పరీక్షల తేదీల కాలమాని పట్టిక విడుదల

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

డిగ్రీ సంవత్సరం వారిగా అభ్యసించిన విద్యార్థులకు చిట్ట చివరి అవకాశం గా గతంలో ప్రకటించిన పరీక్షల తేదీల కాలమాని పట్టికను గురువారం ఎంజి యూనివర్సిటీ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డాక్టర్ మిరియాల రమేష్ విడుదల చేశారు. మే 2వ తారీకు 2023 నుండి మే 22వ తారీకు వరకు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. డిగ్రీ మొదటి సంవత్సరం విద్యార్థులకు ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు నిర్వహించనున్నట్లు, డిగ్రీ రెండు , మూడవ సంవత్సరం విద్యార్థులకు మధ్యాహ్నం రెండు గంటల నుండి 5 గంటల వరకు నిర్వహించనున్నట్లు ఆయన తెలియజేశారు. పరీక్ష రుసుము చెల్లించిన విద్యార్థిని విద్యార్థులు ఇది గమనించి చట్ట చివరి అవకాశాన్ని వినియోగించుకోవలసిందిగా పేర్కొన్నారు. వాతావరణ మార్పుల దృష్ట్యా విద్యార్థులు తగు జాగ్రత్తలు తీసుకుంటూ పరీక్షలకు హాజరు కావలసిందిగా సూచించారు.

మండల పార్టీ అధ్యక్షుడుగా కోరిమిఓంకారం

నవతెలంగాణ -చండూర్



బీజేపీ చండూరు మండల పార్టీ అధ్యక్షుడు గా మండలంలోని ఉడతాల పల్లి గ్రామానికి చెందిన కోరిమిఓంకారం గురువారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగ నియమించిన జిల్లా అధ్యక్షుడు కంకణాల శ్రీదర్ రెడ్డి కి, మునుగోడు మాజీ ఎమ్మెల్యే కోమటి రెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి కి, ఇందుకు సహకరించిన బిజెపి నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచినందుకు గాను, అధ్యక్ష పదవి పట్ల ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు.

కొనసాగుతున్న వీఓఏల నిరసన

నవతెలంగాణ- నాంపల్లి



రాష్ట్రవ్యాప్తంగా ఇందిరా క్రాంతి పథకం లో పనిచేస్తున్న వివోఏలు సిఐటియు ఆధ్వర్యంలో చేపట్టిన సమ్మెలో బాగంగా గురువారం మోకాళ్లపై నిలబడి నిరసన వ్యక్తం చేశారు. నాంపల్లి మండల కేంద్రంలో తహసిల్దార్ కార్యాలయం ముందు వివోఏ లు చేస్తున్న సమ్మె దీక్ష శిబిరాన్ని టిఆర్ఎస్ నాయకులు బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కుంభం కృష్ణారెడ్డి, మండల రైతు బందు సమితి కన్వీనర్ ఏడుదొడ్ల రవీందర్ రెడ్డి సందర్శించి వారిని ఉద్దేశించి మాట్లాడారు. మద్దతు తెలిపిన వారిలో తెలంగాణ అమరవీరుల ఆశయా సాధన సమితి అధ్యక్షుడు కోరే సాయిరాం, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు గాదెపాక వేలాద్రి, హనుమంతు, కొండయ్య రాజశేఖర్. వివో ఏలు ఎస్ కే సైదాబేగం, రోజారాణి, బిక్షపమ్మ, వసుమతి, భవాని, రజిత, సత్యం చంద్రకళ, కళమ్మ, పరహాన, అలివేలు లక్ష్మమ్మ, దీప, యాదమ్మ మమత, రామలింగమ్మ , తదితరులు పాల్గొన్నారు.

భగీరథ జయంతి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

మహాత్మా భగీరథ జయంతి కార్యక్రమాన్ని గురువారం బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బీసీ సంక్షేమ శాఖ ఇన్చార్జ్ అధికారి గోషిక బాలకృష్ణ మహాత్మా భగీరథ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ఉప్పర సంఘం జిల్లా అధ్యక్షులు ఎన్. సుధాకర్, కార్యదర్శి వి. సైదులు,సంఘ సభ్యులు, బీసీ సంక్షేమ శాఖ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వృద్ధురాలకు అండగా కోటయ్య

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మండల పరిధిలోని గోపాలపల్లిలో నీ నిరుపేద వృద్ధురాలు కళ్ళపల్లి లక్ష్మమ్మ కు నార్కట్ పల్లి కి చెందిన ప్రజ్ఞాపురం కోటయ్య భార్య ప్రజ్ఞాపురం భారతమ్మ జ్ఞాపకార్థంగా... వృద్ధురాలు లక్ష్మమ్మకి స్వగ్రామంలో సుమారుగా 1, 50,000 సొంత ఇంటిని నిర్మించి అండగా నిలిచారు. దీంతో ప్రజ్ఞాపురం కోటయ్యని గ్రామ సర్పంచి భద్రాచలం, ఎంపీటీసీ శ్రీనివాస్ రెడ్డి, ఉప సర్పంచ్ సైదులు, వార్డ్ నెంబర్ తదితరులు అభినందించారు.

మంత్రి జగదీశ్‌రెడ్డికి ఫోటో ఫ్రేమ్ అందజేత

నవతెలంగాణ-మునుగోడు



తెలంగాణ రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డికి గురువారం మునుగోడు మండలానికి చెందిన తెలంగాణ స్టూడెంట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు నల్గొండ అంజి హైదరాబాదులోని మంత్రి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి మంత్రి కి ఫోటో ఫ్రేమ్ ను అందజేశారు . ఈ సందర్భంగా అంజి మాట్లాడారు. ఆయన వెంట ఓయూ యూనివర్సిటీ నాయకులు తదితరులు ఉన్నారు.

ఉద్యోగాల కల్పనలో ప్రభుత్వాలు విఫలం

నవతెలంగాణ-మునుగోడు

అధికారంలో ఉన్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించకుండా కాలయాపన చేస్తూ నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతున్నారని చోల్లేడు మాజీ వార్డు సభ్యులు , కాంగ్రెస్ మండల నాయకులు కేశబోయిన మల్లేష్ యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు గురువారం మండల కేంద్రంలో ఆయన నవ తెలంగాణతో మాట్లాడుతూ నేడు నల్గొండ జిల్లా కేంద్రంలోని నల్లగొండ మహాత్మా గాంధీ యూనివర్సిటీ వద్ద నిర్వహించే నిరుద్యోగ నిరసన ర్యాలీని విజయవంతం చేయడానికి మునుగోడు నియోజకవర్గం నుండి వేలాది మంది నిరుద్యోగులు తరలి రావాలని పిలుపునిచ్చారు.

జక్కలి ఐలయ్య యాదవ్‌కు సన్మానం

నవతెలంగాణ-మర్రిగూడ

తెలంగాణ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా రెండవసారి నియమితులైన టిడిపి మునుగోడు నియోజకవర్గ ఇంచార్జ్ జక్కలి ఐలయ్య యాదవ్ ను గురువారం మునుగోడు మండల కేంద్రంలో మర్రిగూడ మండల తెలుగుదేశం పార్టీ నాయకులు శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర నాయకులు పగడాల లింగయ్య, జక్కలి ఐలయ్య యాదవ్,సీనియర్ నాయకులు పుప్పాల యాదయ్య, మర్రిగూడ టౌన్ ప్రధాన కార్యదర్శి గుణగంటి శ్రీరాములు గౌడ్, నాంపల్లి మండల కన్వీనర్ ముగుదాల పార్వతమ్మ, దానబోయిన నరేష్, మంగి మహేష్, తదితరులు పాల్గొన్నారు.

మల్లయ్య ఆశయ సాధనకు కృషి చేయాలి

నవతెలంగాణ-నల్లగొండ

గంగపుత్రల హక్కుల, సమస్యల సాధన కోసం అనునిత్యం ముఖ్య భూమిక పోషించిన గంగపుత్ర సంఘం మాజీ రాష్ట్ర అధ్యక్షులు సర్దార్ ప.యల్ మల్లయ్య ఆశయ సాధన కోసం ప్రతి ఒక బెస్త కులస్తులు కృషి చేయాలని గంగపుత్ర సంఘం రాష్ట్ర గడప శ్రీహరి పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని ఎస్ బి ఆర్ ఫంక్షన్ హాల్ లో గంగపుత్ర సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షులు మల్లయ్య, నల్లగొండ జిల్లా మాజీ అధ్యక్షులు తవిడబోయిన సాయినాథ్ సంస్మరణ సభ హాజరై వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఆ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చంద్ర ప్రకాష్, యువజన రాష్ట్ర అధ్యక్షులు ఏసీ సుధాకర్, కొప్పు సుభాష్, చంద్ర బోస్, ఎంపీటీసీ లు వడ్డే బోయిన రాము, తవిడబోయిన భవాని, కౌన్సిలర్ గడిగ హిమబిందు, రాము, తదితరులు పాల్గొన్నారు

కొనసాగుతున్న ప్రజా చైతన్య యాత్ర

నవతెలంగాణ-నల్లగొండ డెస్క్

సీపీఐ ఆధ్వర్యంలో ఆ పార్టీ నిర్వహిస్తున్న ప్రజా చైతన్య యాత్ర గురువారం మిర్యాలగూడ మండలంలోని జంకు తండ గ్రామపంచాయతీ, ఇండస్ట్రియల్ ఏరియాలో పర్యటించింది. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్నటువంటి ప్రజా వ్యతిరేక విధానాల మీద సిపిఐ పార్టీ రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్రలు బైక్ ర్యాలీలు జాతాలు నిర్వహించి ప్రజలను చైతన్య పరుస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బిల్లా కనకయ్య, ధీరావత్ లింగ నాయక్, అంజన్న, పెల్లి రామలింగం, దాసర్ల దుర్గమ్మ, బంటు రాజేశ్వరి, వలపట్ల వెంకన్న, వాన రాసి సింహాద్రి తదితరులు పాల్గొన్నారు.

హామీలు మరిచిన కేసీఆర్

నవతెలంగాణ- చిట్యాలటౌన్

కెసిఆర్ ప్రభుత్వం తెలంగాణ ప్రజలకు నీళ్లు, నిధులు, నియామకాల పేరుతో అధికారంలోకి వచ్చి 8 సంవత్సరాలు కావస్తున్నా నేటికీ ఏ ఒక్క హామీ అమలు చేయలేక పోవడం జరిగిందని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి లొడంగి శ్రవణ్ కుమార్ విమర్శించారు. సిపిఐ ప్రచార జాత సాయంత్రం చిట్యాల పట్టణానికి చేరుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కనకదుర్గ సెంటర్ లో జరిగిన సమావేశంలో శ్రవణ్ కుమార్ మాట్లాడారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఆసరా పెన్షన్లను రెట్టింపు చేయాలని ఆయన కోరారు. ఇల్లు లేని నిరుపేదలకు 5 లక్షల రూపాయలు చెల్లించి పేదలను ఆదుకోవాలని ఆయన కోరారు. ఈ ప్రచార జాత కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి ఎండి అక్బర్, సిపిఐ పట్టణ కార్యదర్శి ఎస్కే షరీఫ్, పట్టణ నాయకులు మేకల బిక్షం , దేశ గాని,బాలరాజు గుండాల సత్తయ్య, బీసీ సెల్ మండల అధ్యక్షుడు రావుల చిన్న వెంకన్న బాల్ రెడ్డి, మల్లారెడ్డి బాతుక మల్లారెడ్డి, అజీస్ పాషా, బోడ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

నవతెలంగాణ-నల్లగొండ/నల్లగొండ కలెక్టరేట్

ల్యాండ్ ఎక్కువైజేషన్ ఉదయ సముద్రం సంబంధించిన పెండింగ్ పనులు త్వరితగతిన పూర్తయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని ఆర్డిఓ జయచంద్రారెడ్డి అధికారులకు సూచించారు. గురువారం ఆర్డీవో కార్యాలయంలో ఉదయ సముద్రం లిఫ్ట్ ఇరిగేషన్ సంబంధించి డి.ఈ.ఈ, ఏ.ఈ.ఈ లు, డిప్యూటీ ఇన్స్పెక్టర్ తో సమీక్ష సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. కార్యక్రమంలో డి.ఈ.ఈ. విఠలేశ్వర్, ఏఈఈ లు నవీన్ కుమార్, రాజశేఖర్, డిప్యూటీ ఇన్స్పెక్టర్ మత్స్య నాయక్ ఆర్డిఓ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

సామాన్యుడిలా ఎమ్మెల్యే చిరుమర్తి

నవతెలంగాణ-చిట్యాలటౌన్



తన నివాస నుంచి హైదరాబాద్ వెళ్తున్న నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య మార్గ మధ్యలో చిట్యాల లోని కెనరా బ్యాంక్ ఎదురుగా ఉన్న హనుమంతు టీ స్టాల్ వద్ద ఆగి సామాన్యుడిలా స్థానికులతో కలిసి చాయ్ తాగారు టీ స్టాల్ వద్ద ఉన్న స్థానికలతో ముచ్చటించి సమస్యలు తెలుసుకున్నారు హనుమంతు టీ స్టాల్ ఓనర్ జంపాల యాదయ్య ను పలకరిస్తూ హెూటల్ వ్యాపారం ఎలా నడుస్తుందని అడిగారు ఎమ్మెల్యే సాధారణ టీ స్టాల్ వద్ద ఆగి చాయ్ తాగడం అక్కడున్న వారితో మాట్లాడటం తో స్థానికులు సంతోషం వ్యక్తం చేశారు.

నిరుద్యోగుల ర్యాలీని విజయవంతం చేయండి

నవతెలంగాణ-నకిరేకల్

ఈనెల 28న మహాత్మా గాంధీ యూనివర్సిటీలో జరిగే నిరుద్యోగుల నిరసన ర్యాలీని జయప్రదం చేయాలని మాజీ ఎమ్మెల్యే వేదాసు వెంకయ్య పేర్కొన్నారు. గురువారం స్థానిక ప్రెస్ క్లబ్ లో ఆయన విలేకరులతో మాట్లాడారు. నిరుద్యోగుల నిరసన ర్యాలీకి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, నిరుద్యోగులు, నకిరేకల్ నియోజకవర్గ నుండి అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు వేదాసు శ్రీధర్ కుమార్, మాజీ వార్డు సభ్యులు గుణగంటి రాజు గౌడ్, మైనార్టీ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ ఎండి యూసుఫ్ జానీ, ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.